RNI No: TELTEL/2022/83798

www.aksharavelugu.com

# అక్షర వెలుగు

గురు వారం 30.10.2025 | పేజీలు - 8 | సంపుటి - 08 | వెల రూ. 5 | సంచిక- 301 | హైదరాబాద్ | అసోసియేట్ ఎడిటర్ : కవిత పృద్విరాజ్

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వెలుబడుతున్న అక్షర వెలుగు దిన పత్రికలో పని చేయాలని అసక్తి కలిగిన అభ్యర్థులు దిగువ చూపబడిన వాట్సప్ నెంబర్‌కు మీ బయోడేటాను పంపవలెను. అనుభవజ్ఞులకు ప్రధాన్యత కలదు.

9581442622



# మొంథా తూఫాన్ ప్రభావం

## అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం





- మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి
- హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం

**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరం ముసురేసింది. పలుచోట్ల గట్టిగానే కురిసింది., ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా

2వ

## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి



రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరి

2వ

## గూఢచర్యానికి పాల్పడుతున్న వ్యక్తి

### పసిగట్టి అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** గూఢచర్యానికి పాల్పడడమే గాకుండా నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ నడుపుతోన్న 59 ఏళ్ల వ్యక్తిని దిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. విదేశీ అణు శాస్త్రవేత్తలతో అతడికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడి పేరు మహమ్మద్ అదిల్ హుస్సైనీగా గుర్తించారు.. ఇంకా రెండు మూడు మారుపేర్లతో విదేశాల్లోని అణుశాస్త్రవేత్తలను పలుమార్లు సంప్రదించినట్లు, పాక్ సహా పలు దేశాలకు పర్యటించినట్లు వెల్లడించాయి. అతడు భారత్‌కు చెందిన సున్నితమైన సమాచా రాన్ని

2వ

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ మైనారిటీ మంత్రం



- మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ

**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్ లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ



స్వీకారం చేయనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు రాష్ట్రమంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో

2వ

## రహదారి నిర్మాణాల వద్ద క్యూఆర్ కోడ్

- పారదర్శకతకు పెద్దపీట వేసే యోచన
- నిర్మాణ వ్యవహారాలపై ప్రజలు తెలుసుకునే అవకాశం
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

2వ

## ఏన్కూర్ బ్రిడ్జి వద్ద కొట్టుకుపోయిన డిసిఎం

**ఖమ్మం, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** తుపాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురు స్తున్నాయి. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలో గల అంజనాజపురం నిమ్మవాగు బ్రిడ్జి పై నుండి నీళ్లు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కాగా, పల్లిపాడు -ఏన్కూర్ మార్గ మధ్యలో ఉన్న బ్రిడ్జిపై పొంగిపొర్లుతున్న నీటి ప్రవాహం నుంచి డ్రైవర్ డీసీఎం వ్యాను దాటించే ప్రయత్నం చేశాడు. అయితే బ్రిడ్జి మధ్యలోకి రాగానే వాహనం ఆగిపోవడంతో స్థానికులు డీసీఎంను వదిలి ఒడ్డుకు రావాలని ఎంత చెప్పిన వినలేదు. దీంతో డీసీఎం నీటి ప్రవాహంలో కొట్టుకు పోయింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ నీటిలో గల్లంతు అయ్యాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భద్రాచలం వద్ద కొనసాగుతున్న వాయుగుండం

- పలు జిల్లాల్లో జోరుగా వర్షాలు
- చేపలవేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు హెచ్చరిక

2వ

## అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకిరండి

- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు
- పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
- తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి
- సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారు లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్

2వ

## బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

- నితీశ్‌ను ముందు పెట్టి నడుపుతున్న బిజెపి
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ విమర్శలు



**పాట్నా, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** నీతీశ్ కుమార్‌ను ఎదురుగా పెట్టి బిహార్‌లో భాజపా రిమోట్

3వ

### కారు లేకుంటే పిల్లను

## ఇవ్వలేని పరిస్థితి

- కారు కొనద్దని ఎవరికైనా చెప్పగలమా
- టన్నెల్ ప్రాజెక్ట్ పై డికె శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్య
- దాంతో సమస్య పరిష్కారం కాదన్న బిజెపి ఎంపి తేజస్వి



**బెంగళూరు, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** సొంతకారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వరంటూ కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో ట్రాఫిక్

2వ

## 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

### కేబినేట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా

3వ

## స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

- మోసపూరిత కాల్స్ సులువుగా గుర్తింపు
- ట్రాయ్ ఆధ్వర్యంలో ట్రూకాలర్ సేవలు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** భారత టెలికమ్యూనికేషన్ రంగంలో ఒక కీలక మార్పు రాబోతోంది. ఇకపై కాల్ వచ్చే సమయంలో నంబర్‌తో పాటు కాలర్ పేరు కూడా కచ్చితంగా కనిపించేలా ట్రాయ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టే దిశగా కాలింగ్ నేమ్ ప్రజెంటేషన్ సేవను డీఫాల్ట్ ఫీచర్‌గా ప్రవేశ పెట్టాలని ట్రాయ్

2వ

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

- తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు
- బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



**పట్నా, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠబంధన్ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో

3వ

### ఇద్దరు పిల్లలకు

## ఉరేసి తల్లి ఆత్మహత్య

**బెంగళూరు, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** కర్ణాటకలోని కొప్పళ జిల్లాలో ఇద్దరు పిల్లలను హతమార్చి తల్లి ఆత్మహత్యకు పాల్పడింది. కుకనూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో బెణకల్ గ్రామంలో లక్ష్మి భజంత్రి (30), పిల్లలు రమేశ్ (3), జానవి(2)లను హతమార్చి తర్వాత ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సమస్యలు కారణమై ఉంటాయని

3వ

# రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్



(మొదటి పేజీ తరువాయి) యాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం



దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ట్రైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ మైనారిటీ మంత్రం

కలుసుకోవడం, వార్తలకు బలం (మొదటి పేజీ తరువాయి) చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినెట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు



భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు

# తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు

**ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు చేసిన వాతావరణ శాఖ** | **ప్రజలు వాతావరణ సూచనలు పాటించాలని హెచ్చరిక**



**హైదరాబాద్,అక్టోబర్29(అక్షరవెలుగు):** తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు పొంచి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖహెచ్చరికలు జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, విదర్భా ప్రాంతాలకు తక్షణ వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ ప్రకటించింది. రాబోయే కొన్ని గంటల్లో ఏపీ,తెలంగాణ, విదర్భా, మరాఠవాడాలో తీవ్ర వర్షపాతం వల్ల వరద వచ్చే ఛాన్స్ ఉందనిపేర్కొంది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని, వరద ప్రభావంతో రహదారులపై నీరు వచ్చి చేరవచ్చని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతమైన యానంతో పాటు గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఈ ముప్పు పొంచి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్గిరి, పెద్దపల్లి జిల్లాలకు ఈప్రమాదం పొంచివుంది. మరాఠవాడా సమీప ప్రాంతాలలైన నాందేడ్, హింగోలి, పర్భణీ. విదర్భా ప్రాంతం కూడా ఫ్లాష్‌ఫ్లడ్ హెచ్చరికలో ఉన్నాయి. బుల్దానా, అకొలా, అమరావతి, వార్ధా, యవత్మాల్, నాగ్పూర్ జిల్లాలకు ఫ్లడ్ హెచ్చికలు జారీ అయ్యాయి. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లొదని.. వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర తిరగవద్దని ఐఎండీ హెచ్చరించింది. ప్రయాణం ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవాలని



సూచించింది. రైతులు పంటలు, పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని.. స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో ఆయా జిల్లాల డిజాస్టర్ కంట్రోల్ రూమ్, స్థానిక సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచనలు చేసింది. ఐఎండీ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుంచి జారీ అయ్యే తాజా సమాచారం తప్పకుండా పాటించాలని భారత వాతవారణ శాఖ పేర్కొంది.

# అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకిరండి

(మొదటి పేజీ తరువాయి) నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండా లన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలి చిపోయినందున ప్రయాణికులకు ఇబ్బం దులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

# మొంథా తుఫాన్ ప్రభావం.. అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం

(మొదటి పేజీ తరువాయి) ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమ్జ్గ÷న్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# గూఢచర్యానికి పాల్పడుతున్న వ్యక్తి

(మొదటి పేజీ తరువాయి) చేరవేస్తున్నాడని అధికారు లు అనుమానిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా అతడి నుంచి అసలు, నకిలీ పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు. దేశ భద్రతలో కీలకమైన సంస్థలకు సంబంధి ంచిన ఐడీ కార్డులు కలిగిఉన్నట్లు గుర్తించారు. అతడి నెట్‌వర్క్ ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పుర్ నుంచి కార్యకలాపాలు నిర్వహి స్తోందని, అక్కడ నకిలీ ఐడీలు, పాస్‌పోర్టులను తయారుచేస్తు న్నారని తెలిపారు. రష్యా అణు శాస్త్రవేత్త నుంచి డిజైన్‌ను ఇరాన్ శాస్త్రవేత్తకు విక్రయించినట్లు ద ర్యాప్తులో భాగంగా అదిల్ వెల్ల డించినట్లు సమాచారం. అలా వచ్చిన సొమ్మును దుబాయ్‌లో పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. అదిల్‌తో పాటు అతడి సోదరుడు అక్తర్ సున్నితమైన సమాచారాన్ని విక్రయించి, నకిలీ పత్రాల ద్వారా పలు దేశాలకు చెందిన పాస్‌పోర్టులు పొందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అక్తర్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కేఫ్‌ను నడుపుతోన్న మరో అనుమాతుడిని అరెస్టు చేయగా.. నెట్‌వర్క్‌లో భాగమైన మిగిలినవారు పరారీలో ఉన్నారని పోలీసు అధికారి ప్రమోద్‌సింగ్ కుశ్వాహ్ మీడియాకు వెల్లడించారు. ఈ నెట్‌వర్క్ ద్వారా ఎంతమందికి నకిలీ పాస్‌పోర్టులు అందాయనే దిశగా పోలీసులు ఆరా తీస్తున్నారు.

# భద్రాచలం వద్ద కొనసాగుతున్న వాయుగుండం

(మొదటి పేజీ తరువాయి) అమరావతి,అక్టోబర్29(ఆర్‌ఎన్‌ఎ):మొంథా తీవ్ర తుపాను కాకినాడకు దక్షిణంగా నరసాపూర్‌కు సమీపంలో తీరం దాటిందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర వాయువ్యదిశగా పయనిస్తూ క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను ఆనుకొని భద్రాచలం సమీపంలో కొనసాగు తుందని పేర్కొంది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని స్పష్టం చేసింది. భారీ వర్షాలు పడుతాయని ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, ఏలూరు, పశ్చిమగోదావరి, గుంటూరు, బాపట్ల, కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. కోస్తా జిల్లాల్లో గంటకు 60 నుంచి 70 గరిష్టంగా 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెల్లడించింది. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లారాదని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలో అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసింది. పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రేపు ఉత్తరాంధ్రలోని అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

# రహదారి నిర్మాణాల వద్ద క్యూఆర్ కోడ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన రహదారులపై క్యూఆర్ కోడ్ స్కానర్‌లను ప్రవేశపెట్టాలని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. దీంతో రోడ్ల న ఇర్మాణానికి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచడానికి ఇవి ఉపయోగ పడతాయన్నారు. పౌరులు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ప్రాజెక్టు కోసం పని చేసిన కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు, నిర్మాణానికి మంజూరుచేసిన బడ్జెట్, గడువు, నిర్వహణ వంటి కీలక వివరాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. 'స్మార్ట్ రోడ్ల భద్రత' అనే అంశంపై దిల్లీలో నిర్వహించిన ఓ సమావేశంలో ప్రసంగించిన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగా లేకపోతే అందరూ తననే నిందిస్తారని.. మొత్తం వ్యవస్థ చేసిన తప్పునకు తాను మాత్రమే ఎందుకు తిట్లు తినాలని, సోషల్ మీడియాలో ఆరోపణలపై ఎందుకు స్పందించాలని నితిన్ గడ్కరీ చమత్కరించారు. అందుకే రోడ్లకు సంబంధించిన సమాచారమంతా ప్రజలకు బహిర్గతం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అప్పుడే రోడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడే అధికారులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రోడ్లపై క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయడం వల్ల దానిని మంజూరు చేసిన మంత్రి ఎవరు, దాని నిర్మాణం కోసం పనిచేసిన కార్యదర్శులు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు వారి ఫోన్ నంబర్లు, ఫొటోతో సహా అన్ని వివరాలు ప్రజలకు, విలేకరులకు అందుబాటులో ఉంటాయి. ఆయా రోడ్లపై ఏదైనా సమస్య వస్తే వారు నేరుగా ఆ అధికారులనే ప్రశ్నించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇది ప్రధానంగా ప్రజల్లో బాధ్యతను పెంచుతుందని, వివరాలు తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

# కారు లేకుంటే పిల్లను ఇవ్వలేని పరిస్థితి

(మొదటి పేజీ తరువాయి) సమస్యలను తీర్చేందుకు ప్రతిపాదించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ కాంగ్రెస్ నేత ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాటలను భాజపా ఎద్దేవా చేసింది. ఈ టన్నెల్ ప్రాజెక్టును రద్దు చేసి, మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ను విస్తరించాలని భాజపా ఎంపీ తేజస్వీసూర్య డీకే ను కలిశారు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రజలు కార్లు కొనడం వెనక ఉన్న సామాజిక పరిస్థితి సూర్యకు అర్థం కాదని వ్యాఖ్యానించారు. మీరు సొంత వాహనంలో రాకుండా నేను ఆపగలనా..? ప్రజలు వారి కుటుంబాలతో కలిసి సొంతవాహనాల్లో వెళ్లడానికే మొగ్గుచూపుతారు. వారిని కార్లు వాడొద్దని చెప్పగలమా..? అంతగా అవసరం అనుకుంటే ప్రజా రవాణా వాడుకోమని తమ నియోజకవర్గ ప్రజలకు ఎంపీలు విజ్ఞప్తి చేసుకోవచ్చు. అయితే దానిని ఎంతమంది వింటారో చూడాలి. కారులేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచిస్తున్న పరిస్థితి ఉందని శివకుమార్ మీడియాతో మాట్లాడారు. దీనిపై తేజస్వి స్పందిస్తూ.. బెంగళూరు ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి టన్నెల్ రోడ్ ప్రాజెక్టును తీసుకువచ్చారని ఇంతకాలం నేను అపార్థం చేసుకున్నాను. కానీ ఇది ఒక సామాజిక సమస్యను తీర్చడానికి ఉద్దేశించిందని డిప్యూటీ సీఎం స్పష్టత ఇచ్చారు. నేను ఎంత తెలివితక్కువగా ఆలోచించాను' అని డీకే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఉపముఖ్యమంత్రితో భేటీ సందర్భంగా టన్నెల్ రోడ్ ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయాన్ని, ప్రజారవాణాకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రతిపాదనలు చేశానని వెల్లడించారు. అయితే వాటన్నింటిని ఆయన తిరస్కరించారని చెప్పారు. కర్ణాటక రాజధాని నగరమైన బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ఉద్దేశించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత కారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచించే పరిస్థితి ఉందని అన్నారు. దీనిపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే స్పందించారు. రోడ్ ప్రాజెక్టు ఒక సామాజిక సమస్య తీర్చడానికి ఉద్దేశించిన అంశమని ఇంతవరకూ తాను ఆలోచించనే లేదని కౌంటర్ ఇచ్చారు. టన్నెల్ ప్రాజెక్టు రాజధాని ట్రాఫిక్ కష్టాలను తీరుస్తుందని డీకే చెబుతుండగా, ఆ ప్రాజెక్టును రద్దు చేసి ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ కొన్ని ప్రతిపాదనలను తేజస్వి సూర్య డిప్యూటీ సీఎం ముందుంచారు. డీకేను స్వయంగా ఆయన కలిశారు. అయితే ప్రత్యామ్నాయం అడిగితే సొరంగ మార్గమే వద్దని తేజస్వి చెప్పినందున ఆయన సలహాతో ప్రాజెక్టును ఆపేయలేమని డీకే మీడియా ముందు స్పష్టం చేశారు. ప్రజలు కార్లు కొనడం వెనక సామాజిక పరిస్థితి తేజస్వికి అర్థం కాదన్నారు. ఇవాళ సొంతకారు లేని అబ్బాయిలకు ఆడపిల్లను ఇవ్వడానికి కూడా వెనుకంజ వేస్తున్న పరిస్థితి ఉందని డీకే అన్నారు. డీకే వ్యాఖ్యలపై అంతే వేగంగా తేజస్వి స్పందించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్య తీర్చడానికి రోడ్ ప్రాజెక్ట్ తీసుకువచ్చారని తాను ఇంతకాలం అనుకున్నానని, కానీ ఇది ఒక సామాజిక సమస్యని తీర్చేందుకు ఉద్దేశించినదని డీకే స్పష్టత ఇచ్చారని అన్నారు. తాను చాలా తెలివి తక్కువగా ఆలోచించానంటూ వ్యాఖ్యానించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్యలతో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే ఈ ఐటీ రాజధాని కష్టాలకు టన్నెల్ ప్రాజెక్ట్ ఒక మంచి పరిష్కారం అని డీకే ఎప్పటినుంచో చెప్తున్నారు. దానివల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజా రవాణా విషయంలో సరైన పరిష్కారం కాదని సూర్య వ్యతిరేకిస్తున్నారు.

# రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లు

**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా.. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది.. ఇక, తుఫాన్ ప్రభావంతో.. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారి మళ్లించగా.. కోస్తా ప్రాంతాలు.. విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు.. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ.

## సంపాదకీయం

### యువతలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి

# సమాజం ఎటు పోతోంది?

ఇప్పటి యువత ఆధునిక సాంకేతిక ప్రపంచంలో పెరిగి, అవకాశాలతో నిండిన కాలంలో జీవిస్తోంది. కానీ అదే సమయంలో ఈ తరం ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి మాత్రం భయానక స్థాయికి చేరుకుంది. ఉద్యోగ పోటీలు, సోషల్ మీడియా ఒత్తిడి, సంబంధాల సంక్లిష్టత, కుటుంబ అంచనాలు ఇవన్నీ కలిసి యువత మనసులపై భారంగా మారుతున్నాయి. వెలుపల చూస్తే చక్కని జీవితం అనిపించినా, అంతరంగంలో ఎన్నో ప్రశ్నలు, భయాలు, నిరాశలు దాగి ఉన్నాయి. సోషల్ మీడియా ఈ ఒత్తిడిలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. ప్రతి ఒక్కరూ తమ జీవితంలోని 'హైలైట్ మోమెంట్స్' మాత్రమే చూపించే వేదికగా మారిన ఈ మీడియా వాస్తవాన్ని వక్రీకరిస్తోంది. ఇతరులు సక్సెస్ అవుతున్నారు, తాము వెనుకబడ్డామని భావించే భావజాలం యువతలో అసహనాన్ని పెంచుతోంది. ప్రతి లైక్, ప్రతి కామెంట్, ప్రతి ఫాలో సంఖ్యే ఇప్పుడు ఆత్మవిశ్వాసానికి కొలమానం అవుతోంది. ఇలా వాస్తవం కన్నా వర్చువల్ ప్రపంచంలో ఎక్కువగా మునిగిపోయే పరిస్థితి మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉద్యోగ పోటీలు కూడా ఈ ఒత్తిడిని మరింత పెంచుతున్నాయి. ఒక సీటుకి వందల మంది పోటీ పడే పరిస్థితి యువతలో ఆందోళనను, ఆత్మన్యూనతను పెంచుతోంది. "మనం సరిపోమేమో", "మనకెందుకూ అవకాశం రాదేమో" అనే ఆలోచనలు మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఉన్నత విద్యావంతులైన యువకులు కూడా నిరుద్యోగం వలన డిప్రెషన్‌లోకి జారిపోతున్నారు. ఒకసారి ఆ దిశలో అడుగుపెడితే తిరిగి సాధారణ స్థితికి రావడం కష్టమవుతోంది. సంబంధాల సమస్యలు కూడా మరో ముఖ్య కారణం. ప్రేమ, వివాహం, కుటుంబ బంధాలు ు ఇవి అన్నీ ఇప్పుడు ఒత్తిడికి కారణమవుతున్నాయి. సోషల్ మీడియా స్నేహాలు తాత్కాలికంగా, సంబంధాలు సున్నితంగా మారాయి. నమ్మకం తగ్గిపోవడం, భావోద్వేగ అనుబంధం లేమి యువతలో ఒంటరితనాన్ని పెంచుతోంది. తల్లిదండ్రుల అంచనాలు కూడా ఈ ఒత్తిడిలో భాగమే. పిల్లలపై విజయానికి పీడన పెంచడం, మార్కులు లేదా ఉద్యోగమే జీవితమని భావించడం వంటి ధోరణులు యువత మనసుల్లో దడ సృష్టిస్తున్నాయి. అధునాతన జీవనశైలీ కూడా మానసిక ఆరోగ్యానికి ప్రతికూలంగా మారింది. తగిన నిద్ర లేకపోవడం, అహారపు అలవాట్లలో మార్పు, శారీరక వ్యాయామం లేకపోవడం వంటి అంశాలు డిప్రెషన్ తీవ్రతను పెంచుతున్నాయి. ఇవన్నీ క్రమంగా శారీరక, మానసిక వ్యాధులకు దారితీస్తున్నాయి. మనసు బలహీనమైతే శరీరం కూడా బలహీనమవుతుంది అన్న సత్యం మరచిపోతున్నారు. ఇప్పటి యువతకు కావలసింది అవగాహన, అర్థం చేసుకునే సహచరులు, మాట్లాడే వేదిక. మానసిక ఆరోగ్యం గురించి ఇంకా చాలా మంది మాట్లాడటానికి సిగ్గుపడుతున్నారు. కానీ డిప్రెషన్ కూడా ఒక వ్యాధే అది శరీరానికి కాకుండా మనసుకి వస్తుంది అంతే. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు అందరూ యువతతో ఓపెన్‌గా మాట్లాడాలి. విన్నపాలు విని, ప్రోత్సాహం ఇవ్వాలి. ప్రభుత్వం, విద్యాసంస్థలు కూడా దీనిపై దృష్టి పెట్టాలి. ప్రతి కాలేజీలో, విశ్వవిద్యాలయంలో కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఇది ఇప్పుడు ఒక లగ్జరీ కాదు, అవసరం. యువతే దేశ భవిష్యత్తు, వారి మానసిక ఆరోగ్యం బాగుంటేనే దేశం ముందుకు సాగుతుంది. చివరగా, ప్రతి యువకుడు గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటే జీవితం ఒక్క పరీక్షతో, ఒక్క ఫలితంతో నిర్ణయించబడదు. విజయం తాత్కాలికం, విఫలం శాశ్వతం కాదు. మనసును గెలుచుకోవడం నేర్చుకుంటే, ప్రపంచం మనదే అవుతుంది. మానసిక ఆరోగ్యం అంటే బలహీనత కాదు, అది ధైర్యానికి, పరిపక్వతకు సూచిక. సమాజం ఈ విషయాన్ని అర్థం చేసుకున్నప్పుడే యువత నవ్వులు నిజమైన ఆనందంగా మారుతాయి.

కవితా పృధ్విరాజ్
అసోసియేట్ ఎడిటర్

# రాష్ట్రంలో పెరుగుతున్న రాజకీయ వ్యతిరేకతలు

## ప్రజాస్వామ్యానికి నష్టం లేదా బలం?

రాష్ట్ర రాజకీయ వాతావరణం ఇటీవలి నెలలుగా వేడెక్కుతోంది. ప్రతి విధానంపై, ప్రతి నిర్ణయంపై ప్రజలు, ప్రతిపక్షాలు, సామాజిక వర్గాలు తీవ్ర స్పందన వ్యక్తం చేస్తున్నాయి. ఇది ఒకపక్క ప్రజాస్వామ్య చైతన్యానికి సూచనగా కనిపిస్తే, మరోపక్క ఈ వాదోపవాదాలు హద్దులు దాటితే పాలనలో అస్థిరత, ప్రజల్లో విభజన, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం కూడా ఉంది. ప్రజాస్వామ్యంలో వ్యతిరేకతలు సహజం కానీ, అవి ఆరోగ్యకరంగా కొనసాగడమే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఐదు సంవత్సరాలకు ఒకసారి ఓటు వేయడం కాదుబీ అది ప్రతి రోజూ ప్రజలు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తం చేయగలగడం. ప్రజలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం, ప్రశ్నించడం, బాధ్యతను కోరడం ు ఇవే ప్రజాస్వామ్య ప్రాణం. ఈ దిశలో చూస్తే, రాష్ట్రంలో పెరుగుతున్న రాజకీయ వ్యతిరేకతలను ప్రజల చైతన్యానికి సంకేతంగా పరిగణించవచ్చు. కాని, ఆ వ్యతిరేకతలు వ్యక్తిగత ద్వేషానికి, రాజకీయ లాభ నష్టాల క్రీడలకు వేదికగా మారితే మాత్రం వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటుంది. ఇటీవలి కాలంలో పలు ప్రభుత్వ నిర్ణయాలు సంక్షేమ పథకాలు, భూసంస్కరణలు, నియామక విధానాలు, ప్రాజెక్టుల కేటాయింపులు అన్నీ ప్రజా చర్చకు దారితీశాయి. ప్రతిపక్ష పార్టీలు వీటిని రాజకీయ ఆయుధాలుగా ఉపయోగిస్తుండగా, ప్రభుత్వం కూడా తమ వైపు ఉన్న సానుకూల అంశాలను ప్రచారం చేస్తోంది. ఈ పరిస్థితి సాధారణంగా కనిపించినప్పటికీ, దాని వెనుక ఒక పెద్ద ప్రశ్న ఉంది: ఈ విభేదాలు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నాయా? లేక విభజనాత్మక వాతావరణాన్ని పెంచుతున్నాయా? పాలనలో పారదర్శకత కోసం వ్యతిరేకతలు అవసరం. ప్రతిపక్షం ఉన్నత ప్రమాణాలతో ప్రశ్నించాలి, ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి. ఇదే ప్రజాస్వామ్య ధర్మం. ఉదాహరణకు, ఒక పథకం అమలులో లోపాలుంటే దానిని బయటపెట్టడం ప్రజలకు మేలు చేస్తుంది. కానీ, అదే విషయాన్ని రాజకీయ లాభం కోసం వక్రీకరించడం ప్రజల్లో గందరగోళం సృష్టిస్తుంది. ఈ తేడాను అర్థం చేసుకునే పరిపక్వతే ప్రజాస్వామ్యానికి బలం. ఇంకా ఒక ప్రధాన అంశం ప్రజల పాత్ర. ప్రజలు ఏ విధమైన సమాచారం వింటే వెంటనే నమ్మకూడదు. ప్రతి రాజకీయ ప్రకటన వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని తెలుసుకోవాలి. సోషల్ మీడియా యుగంలో ప్రతి వ్యాఖ్య, ప్రతి వీడియో ఒక అభిప్రాయం కాకుండా, ఒక అజెండాగా మారిపోతోంది. ఈ సందర్భంలో ప్రజలు వివేకంతో, వివేచనతో స్పందిస్తేనే రాజకీయ వాతావరణం సంతులితంగా ఉంటుంది. ప్రతిపక్షాల దృష్టికోణం కూడా మారాలి. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడం కాదుబీ ప్రజలకు ప్రత్యామ్నాయ విధానాలను చూపడం, నిర్మాణాత్మక విమర్శలు చేయడం అవసరం. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం బలహీనమైతే ప్రభుత్వం కూడా నిర్లక్ష్యానికి లోనవుతుంది. అందుకే సజీవమైన ప్రతిపక్షం ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి గుర్తు. అదేవిధంగా, ప్రభుత్వం కూడా వ్యతిరేక స్వరాలను అణగదీయడం కన్నా వాటిని విన్నపంగా స్వీకరించాలి. ప్రజలలో ఉన్న అసంతృప్తిని అర్థం చేసుకోవడం, సమస్యలకు స్పందించడం పాలనలో బాధ్యత. పాలక వర్గం విమర్శలను శత్రుత్వంగా చూడకుండా, వాటిని ప్రజా అభిప్రాయం ప్రతిబింబంగా గుర్తిస్తే పాలన స్థిరంగా ఉంటుంది. ఇక చివరగా, ప్రజాస్వామ్యం బలంగా నిలవాలంటే చర్చా సంస్కృతి, సహనశక్తి, పరస్పర గౌరవం పెరగాలి. రాజకీయ విభేదాలు తప్పనిసరిగా ఉంటాయి, కాని అవి అభివృద్ధికి అడ్డుకాదని గుర్తించాలి. ప్రజల ప్రయోజనమే ప్రధాన లక్ష్యంగా ఉన్నంతవరకు వ్యతిరేకతలన్నీ ప్రజాస్వామ్యానికి బలం అవుతాయి. అదే మన వ్యవస్థను బలపరచే మార్గం.

# తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత

### వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు



వరంగల్, అక్టోబర్ 29 (అక్షర వెలుగు): మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్‌ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా క్లలెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది. హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిరిసిల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు. 'మొంథా' తుపాను వాయుగుండంగా బలహీనపడింది. గడచిన 6 గంటలుగా ఇది 12 కి.మీ వేగంతో కదులుతోంది. తెలంగాణ భూభాగంపై దీని ప్రభావం కొనసాగుతోంది. భద్రాచలానికి 50 కి.మీ, ఖమ్మం జిల్లాకు 110 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృతమైంది. ఒడిశాలోని మల్కన్‌గిరికి 130 కి.మీ దూరంలో ఉంది. ఉత్తర వాయవ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడనుంది. దీని కారణంగా రాగల 12 గంటల్లో తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో భారీ వర్షాలు పడనున్నాయి. తెలంగాణలో ఒకట్రెండు ప్రాంతాలకు ఆకస్మిక వరద హెచ్చరికలను విశాఖ వాతావరణ కేంద్రం జారీ చేసింది. పలు ప్రాంతాల్లో 35-45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి: కృష్ణయ్య

**హైదరాబాద్,అక్టోబర్29(అక్షరవెలుగు):** స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం తగదన్నారు.

# 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం




(మొదటి పేజీ తరువాయి) ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని

# బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన



(మొదటి పేజీ తరువాయి) కంట్రోల్ సర్కారును నడుపుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని కేంద్రం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని విమర్శించారు. ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే మోదీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముజఫ్ఫర్‌పుర్‌లో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లోనూ ఇది పునరావృతమవుతుందని ఆరోపించారు. బిహార్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడుస్తోందని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను. భాజపా కేవలం నీతీశ్ కుమార్‌ను వాడుకుంటోంది. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఛఠ్ పూజ సందర్భంగా దిల్లీలోని యమునా నది ఘాట్ వద్ద పూజలు చేయనున్నట్లు ప్రకటించిన ఆయన.. ఆ తర్వాత అది కృత్రిమంగా నిర్మించిందని తెలుసుకుని వెనకడుగు వేశారని రాహుల్ విమర్శించారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ ఎంతకైనా వెళ్తారంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. బిహార్ లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రజలు తమ సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధునిక నలంద విశ్వవిద్యాలయానికి కాంగ్రెస్ హయాంలోనే నాంది పడిందన్నారు. భవిష్యత్తులో అమెరికన్లు సైతం తమ ఉన్నత విద్య కోసం ఇక్కడి వస్తారని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వస్తే రూ.500కే వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ఆర్జేడీ నేత, 'మహాగఠ్‌బంధన్' సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ ప్రకటించారు. ఇటీవల కాలంలో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకున్న అనేక ప్రజాకర్షక చర్యలు.. గతంలో తాను ఇచ్చిన హామీలకు నకలు అని విమర్శించారు. బయటి వ్యక్తుల నియంత్రణలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. అవినీతి, శాంతిభద్రతలపై రాజీలేని వైఖరిని అవలంబిస్తానని తెలిపారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఆయన వీధి రౌడీలా మాట్లాడారంటూ మండిపడింది. ప్రధానికి ఓటు వేసిన ప్రతి వ్యక్తిని ఆయన అవమానించారు. ఓటర్లను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. కాంగ్రెస్, రాహుల్ గాంధీ చొరబాటుదారులకు బహిరంగంగా అండగా నిలుస్తున్నారని దుయ్యబట్టింది.

# సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

(మొదటి పేజీ తరువాయి) బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

# ఇద్దరు పిల్లలకు ఉరేసి తల్లి ఆత్మహత్య



(మొదటి పేజీ తరువాయి) భావించారు. అయితే మృతురాలు లక్ష్మి తల్లి బసవ్వ ఆరోపణలతో కొత్త అంశం వెలుగులోకి వచ్చింది. అదే గ్రామానికి చెందిన బీరప్ప అనే వ్యక్తితో లక్ష్మికి వివాహేతరసంబంధం ఏర్పడిందని,అతడి ఒత్తిడిని తట్టుకోలేక కొన్ని నెలలకాలంగా ఇబ్బంది పడుతున్నట్టు ఆరోపించారు. భర్త పిల్లలను వదిలిపెట్టి వచ్చేయాలని, ఇద్దరం కలసి కాపురం చేద్దామని బీరప్ప వేధించాడని అదే మానసికంగా ఇబ్బంది కలిగి లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడినట్టు పేర్కొన్నారు. తొలుత ఇద్దరి పిల్లలను ఉరి వేసి హతమార్చిన తర్వాత లక్ష్మి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. జిల్లా ఎస్పీ డాక్టర్ రామ్ ఎల్ అరసిద్ది సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com తెలుగు దిన పత్రిక

# వ్యవసాయ రంగం సంక్షోభం
## రైతు భవిష్యత్తు ఎటు?

భారతదేశం ఒక వ్యవసాయ ప్రధాన దేశం. దేశ జనాభాలో సుమారు 55 శాతం మంది నేరుగా లేదా పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడిపోతున్నారు. కానీ ఈ రంగం ప్రస్తుతం తీవ్రమైన కష్టాల్లో చిక్కుకుంది. ఒకప్పుడు "అన్నదాత"గా గౌరవించబడిన రైతు, ఇప్పుడు అప్పుల బారిన పడి, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి చేరుకున్నాడు. వర్షాలపై ఆధారపడే పంట వ్యవస్థ, మార్కెట్‌లో అస్థిర ధరలు, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయం – ఇవన్నీ కలసి వ్యవసాయాన్ని లాభరహిత రంగంగా మార్చేశాయి. పంట పండించినా రైతు నష్టపోవడం, పండించకపోయినా నష్టపోవడం అనేది ఈ రంగానికి నేటి వాస్తవ చిత్రం. ప్రకృతి మార్పులు కూడా వ్యవసాయ రంగంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. గత కొన్నేళ్లుగా వర్షాల విధానం పూర్తిగా మారిపోయింది. ఎప్పుడు కురిసినా వరదలు, లేకుంటే కరువు అనే రెండు అతి పరిస్థితులు రైతును భయపెడుతున్నాయి. ఒకే పంటకు విత్తనాలు వేసినా వర్షాల కొరతతో పంట విఫలం కావడం, పంటలు మునిగి నష్టపోవడం తరచుగా జరుగుతోంది. ఈ కారణంగా రైతు ప్రతి సీజన్‌కి ముందు "ఈసారి వర్షం ఎలా ఉంటుంది?" అని భయపడుతున్నాడు. పంటలకు సరైన నీటి వనరులు లేకపోవడం వల్ల అనేక ప్రాంతాల్లో పొలాలు పాడైపోతున్నాయి. నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నా, వాటి ప్రయోజనం రైతు వరకూ సరిగా చేరడం లేదు. ఆర్థిక పరంగా చూస్తే రైతు స్థితి మరింత దయనీయంగా ఉంది. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, డీజిల్, కార్మికుల వేతనాలు అన్నీ రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. పంట పండించే ఖర్చు భారీగా పెరిగినా, మార్కెట్‌లో ధర మాత్రం పెరగడం లేదు. రైతు చెమటోడ్చి పండించిన పంటకు మధ్యవర్తులు, మిల్లర్లు, వ్యాపారులు అధిక లాభాలు సంపాదిస్తుండగా, నిజమైన కష్టజీవి రైతు చేతిలో మాత్రం తగినంత లాభం మిగలడం లేదు. ప్రభుత్వ మద్దతు ధరలు కూడా చాలా పంటలకు వర్తించకపోవడం రైతు నిరాశకు కారణం. పంటల బీమా పథకాలు, రైతు బంధు వంటి పథకాలు ఉన్నా అవి సరిగా అమలు కావడం లేదు. బీమా సంస్థలు పరిహారం చెల్లించడంలో ఆలస్యం చేస్తాయి. కొన్నిసార్లు పరిహారం రాకపోవడంతో రైతులు దెబ్బతింటున్నారు. ఒక పంట విఫలమైతే, దాని నష్టాన్ని తట్టుకునే స్థోమత రైతుకు ఉండదు. ఈ స్థితి అతనిని అప్పుల బారిన పడేలా చేస్తుంది. గ్రామీణ రుణ వ్యవస్థలు సక్రమంగా పనిచేయకపోవడంతో రైతులు మళ్లీ ప్రైవేట్ అప్పులపై ఆధారపడుతున్నారు. ఈ దుష్ప్రభావం రైతు కుటుంబం మొత్తానికీ తీవ్ర సమస్యలను తెచ్చిపెడుతోంది. సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయంలో ఉపయోగపడే అవకాశం ఉన్నా, గ్రామీణ స్థాయిలో రైతులకు అవగాహన లేకపోవడం పెద్ద అడ్డంకిగా మారింది. డ్రిప్ ఇరిగేషన్, స్మార్ట్ ఫార్మింగ్, డ్రోన్ల ద్వారా పంట పరిశీలన వంటి ఆధునిక పద్ధతులు ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో అందుబాటులో లేవు. ప్రభుత్వ వ్యవసాయ శాఖలు, పరిశోధనా కేంద్రాలు రైతులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చే విధంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. పంటల ఎంపిక, నేల తత్వం, నీటి వినియోగం వంటి అంశాలలో శాస్త్రీయ మార్గదర్శకాలు అందిస్తే రైతులు మరింత లాభపడగలరు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ ఆధారిత మార్కెట్ వ్యవస్థ అవసరం. రైతు ఉత్పత్తులను ప్రాసెస్ చేసి ఎగుమతి చేయగల విధంగా ప్రభుత్వం మద్దతు ఇవ్వాలి. కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, నేరుగా రైతు నుంచి వినియోగదారుడికి చేరే మార్కెట్లు ఏర్పాటైతే రైతుకు నిజమైన లాభం దక్కుతుంది. మధ్యవర్తుల ఆధిపత్యం తగ్గితే రైతు ఆదాయం పెరగగలదు. ఇది సాధ్యమైతేనే వ్యవసాయం తిరిగి స్థిరపడుతుంది. ప్రభుత్వాలు ప్రతి ఎన్నికల్లో రైతు సంక్షేమం పేరుతో హామీలు ఇస్తున్నా, అమలు మాత్రం సగం మాత్రమే జరుగుతోంది. రైతు సమస్యలను తాత్కాలికంగా పరిష్కరించే బదులు దీర్ఘకాలిక దిశగా ప్రణాళికలు అవసరం. నీటి వనరుల సమర్థ వినియోగం, రైతు విద్య, మార్కెట్ సంస్కరణలు, సాంకేతిక సహాయం ఇవన్నీ సమగ్రంగా అమలు అయితేనే రైతు నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. రైతు భవిష్యత్తు భద్రంగా ఉండటం అంటే దేశ భవిష్యత్తు భద్రంగా ఉండటం. రైతు లేకుండా దేశం బతకదు, ఆహార భద్రత కూలిపోతుంది. కాబట్టి వ్యవసాయ రంగాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. రైతు చెమట చుక్కతో పుడుతున్న అన్నం విలువైనదని మనం గుర్తించాలి. రైతు చిరునవ్వు మళ్లీ కనిపించే రోజు రావాలంటే, అతనికి గౌరవం, భరోసా, భద్రత ఇవ్వడం మన సమాజపు తొలి కర్తవ్యం.

# సోషల్ మీడియా ప్రభావం
## సమాచార యుగం సత్యం మరియు అపోహలు

సాంకేతిక విప్లవం మన జీవితంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. వాటిలో అత్యంత ముఖ్యమైనది సోషల్ మీడియా. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), వాట్సాప్ వంటి వేదికలు నేటి మనిషి రోజువారీ జీవితంలో భాగమైపోయాయి. సమాచారాన్ని పంచుకోవడం, కొత్త విషయాలు తెలుసుకోవడం, స్నేహితులతో సంబంధాలు కొనసాగించడం ౹ ఇవన్నీ ఇప్పుడు కేవలం ఒక టచ్ దూరంలో ఉన్నాయి. కానీ ఈ సౌలభ్యం వెనుక ఉన్న ప్రమాదాలను మనం గమనించకపోతే, సోషల్ మీడియా ఆశీర్వాదం కాకుండా శాపంగా మారే ప్రమాదం ఉంది. సోషల్ మీడియా మనకు సమాచారాన్ని తక్షణం అందించే సాధనంగా మారింది. ప్రపంచంలో ఎక్కడ ఏం జరుగుతుందో క్షణాల్లో తెలుసుకునే అవకాశం కల్పించింది. రాజకీయాల నుంచి వినోదం వరకు, క్రీడల నుంచి వ్యాపారం వరకు అన్ని రంగాల సమాచారమూ ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా చేరుతోంది. ఈ స్వేచ్ఛ మనకు తెలియని విషయాలను నేర్పుతున్నప్పటికీ, అదే సమయంలో అబద్ధాలూ, తప్పుడు వార్తలూ కూడా వేగంగా వ్యాపిస్తున్నాయి. సత్యం మరియు అపోహల మధ్య తేడా గుర్తించలేని పరిస్థితి ఏర్పడింది. ఇది ప్రజాస్వామ్యానికి, సామాజిక సమన్వయానికి ప్రమాదకర సంకేతం. తప్పుడు సమాచారం లేదా ఫేక్ న్యూస్ సోషల్ మీడియాలో ప్రధాన సమస్యగా మారింది. రాజకీయ ప్రయోజనాలు, వర్గపోరాటాలు, మత విభజనలు ఇవన్నీ ఫేక్ పోస్టులు, దారి తప్పించే వీడియోలు, ఎడిట్ చేసిన ఫోటోల ద్వారా మరింత ప్రబలుతున్నాయి. ప్రజలు ఆ సమాచారాన్ని పరిశీలించకుండా నమ్మి షేర్ చేయడం వల్ల అపోహలు మరింత వేగంగా వ్యాపిస్తున్నాయి. దీని ప్రభావం ఎన్నికల ఫలితాలపై, సామాజిక వాతావరణంపై, వ్యక్తిగత సంబంధాలపై కూడా కనిపిస్తోంది. ఒక క్లిక్‌తో ప్రపంచం మారే ఈ కాలంలో బాధ్యతతో వ్యవహరించడం మనందరి కర్తవ్యం. మరోవైపు, సోషల్ మీడియా వ్యక్తిగత జీవితంపై చూపుతున్న ప్రభావం కూడా గమనించదగ్గది. మనిషి నేటి రోజుల్లో నిజ జీవితానికి దూరమై వర్చువల్ ప్రపంచంలో ఎక్కువ సమయం గడుపుతున్నాడు. లైకులు, ఫాలోవర్లు, కామెంట్లు మన భావోద్వేగాల మాపకం అయ్యాయి. ఇవి మనసులో అసహనం, పోలికలు, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా యువత ఈ మాయాజాలంలో ఇరుక్కుపోతున్నారు. వాస్తవ జీవితంలో కష్టపడటం కంటే, వర్చువల్ గుర్తింపు కోసం ఎక్కువగా ప్రయత్నిస్తున్నారు. ఇది సమాజంలో ఒక కొత్త ఒత్తిడిని సృష్టిస్తోంది. అయితే సోషల్ మీడియాకు సానుకూల వైపులూ ఉన్నాయి. ఇది సాధారణ ప్రజల గొంతుకగా మారింది. అన్యాయంపై మాట్లాడటానికి, అవినీతి బయట పెట్టడానికి, సామాజిక సేవా కార్యక్రమాలు విస్తరించడానికి ఇది గొప్ప వేదిక. ప్రకృతి విపత్తులు, రక్తదానం, సహాయ చర్యలు వంటి సందర్భాల్లో సోషల్ మీడియా ద్వారా సహాయం క్షణాల్లో చేరుతుంది. చిన్న వ్యాపారాలు కూడా తమ ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేయగలుగుతున్నాయి. కాబట్టి, దీనిని ఎలా వాడాలో తెలుసుకోవడమే అసలు కీ. సోషల్ మీడియా వినియోగంలో ప్రధానంగా బాధ్యత మరియు అవగాహన అవసరం. ఏ వార్త అయినా నమ్మకముందు దాని మూలాన్ని పరిశీలించడం అలవాటు కావాలి. వాస్తవం, అబద్ధం మధ్య తేడా తెలుసుకునే సామాజిక విద్య పాఠశాల స్థాయి నుంచే ఉండాలి. సాంకేతిక పరిజ్ఞానం అందించే స్వేచ్ఛ మన మంచికే, కానీ దాన్ని వాడే విధానం మన చేతుల్లోనే ఉంది. అవగాహనతో వాడితే సోషల్ మీడియా శక్తి అవుతుందిబీ అవివేకంగా వాడితే అది మానవ సంబంధాలను ధ్వంసం చేసే శక్తిగా మారుతుంది. ప్రభుత్వాలు కూడా సోషల్ మీడియా నియంత్రణలో సంతులనం పాటించాలి. స్వేచ్ఛను అణగదీయకుండా, తప్పుడు సమాచారాన్ని అరికట్టే చట్టాలు అవసరం. సైబర్ సెక్యూరిటీ, డేటా ప్రైవసీ, ఆన్‌లైన్ ఎథిక్స్ వంటి అంశాల్లో కఠిన నిబంధనలు పెట్టి అమలు చేయాలి. అంతేకాక, సోషల్ మీడియా కంపెనీలు కూడా తమ బాధ్యతను గుర్తించి తప్పుడు సమాచారాన్ని వెంటనే తొలగించే విధానం పాటించాలి. సమాచార యుగం మనకు అసంఖ్యాక అవకాశాలు తెచ్చింది. కానీ సత్యం, అపోహ మధ్య ఉన్న సరిహద్దు రోజురోజుకీ మసకబారుతోంది. సోషల్ మీడియా ఒక అద్భుత సాధనమే కానీ, దాన్ని జాగ్రత్తగా వాడటం నేర్చుకోవాలి. ప్రతి యూజర్ తన మాట, తన పోస్ట్ సమాజంపై చూపే ప్రభావాన్ని ఆలోచిస్తేనే ఈ వేదిక మనకు నిజమైన శక్తిగా ఉంటుంది. సాంకేతికత మన చేతిలో ఉన్న సాధనం మాత్రమే దానిని మనం ఎలా వాడతామన్నదే భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

# సముద్రంలో గల్లంతయిన యువ మత్స్యకారుడు

కాకినాడ, అక్టోబర్ 29 (అక్షర వెలుగు): కాకినాడ నగరం దుమ్ములపేటకు చెందిన గద్దేపల్లి సాయిరామ్ (21) అనే యువకుడు మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో కుంభాభిషేకం రేవు వద్ద నిలుపుదల చేసిన బోట్లను తాళ్లతో కట్టేందుకు వెళ్లాడు. ఆ క్రమంలో ? సముద్రంలో ఆ యువకుడు గల్లంతయ్యాడు. అయితే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గల్లంతయిన యువకుడి ఆచూకీ కోసం అధికారులు గాలింపు ముమ్మరం చేశారు. దీనిలో భాగంగా బుధవారం ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ , ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్నారు. బోట్లపై వెళ్లి వలలు వేసి ఎన్ డీ ఆర్ ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. బుధవారం ఉదయం నుండి కూడా రెండు బృందాలు గాలిస్తున్నప్పటికీ సాయంత్రం వరకు మత్స్యకార యువకుడికి సంబంధించిన ఆధారాలు లభించలేదు.

# కూలిన బ్రహ్మంగారి ఇల్లు

బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 29 (అక్షర వెలుగు): భారీ వర్షాలకు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహం మంగళవారం రాత్రి కుప్పకూలింది. కడప జిల్లా కందిమల్లయ్యపల్లె గ్రామంలో ఉన్న ఆయన ఇల్లు దక్షిణ వైపు గోడ కూలిపోయింది. 1979, 1982లో ముగ్గురు యాత్రికులు పాత ఇంటి స్థానంలో గదులు, వరండాను రాతి కట్టడంతో నిర్మించారు. గోడ కూలిపోవడానికి మఠం అధికారుల నిర్లక్ష్యమే కారణమని యాత్రికులు విమర్శిస్తున్నారు. టోకెన్ రూపంలో యాత్రికుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప కనీసం మరమ్మతులు కూడా చేయించకపోవడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# అమరవీరుల సంస్మరణలో భాగంగా సైకిల్ ర్యాలీ

వరంగల్,అక్టోబర్ 29 (అక్షర వెలుగు): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్‌తో పాటు చాహత్ బాజ్ పాయి, ఎన్‌డీపీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ పచ్చా జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుంచి అంబేద్కర్ సెంటర్, ఆదాలత్ సెంటర్, హనుమకొండ కలెక్టర్ కార్యాలయం నుంచి నక్కలగుట్ట మీదుగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. పోలీస్ కమిషనర్ సైక్లింగ్ రైడర్లతో కలిసి పోలీస్ అమర వీరులకు జోహర్లు అంటూ నినాదాలు చేస్తూ వారిని ఉత్సహరిచారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సైకిల్ రైడర్లకు పోలీసు అధికారులు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, చిన్నారులు, వృద్ధులు, పోలీసులు ఉత్సహంగా పాల్గొన్నారు.

# మూసీనదికి వరదపోటు

ఏడుగేట్లు ఎత్తి నీటి విడుదల



నల్లగొండ,అక్టోబర్29(అక్షరవెలుగు): నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ నదికి వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి మూసీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో మూసీ ప్రాజెక్టు ఏడు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి దిగువకు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టు 3, 4, 5, 6, 8, 10, 12 క్రస్ట్ గేట్లను 4 అడుగుల మేర ఎత్తినట్లు అధికారులు తెలిపారు. గేట్లను ఎత్తడంతో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. జూలూరు– రుద్రవెల్లిలో లెవల్ బ్రిడ్జి వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో పోచంపల్లి– బీబీనగర్ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు బీబీనగర్, భువనగిరికి వెళ్లేందుకు పెద్ద రావులపల్లి నుండి చుట్టూ తిరిగి వెళుతున్నారు. మూసీ ఉధృతితో అధికారులు ఇరు వైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. అధికారులు పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మూసీ పరివాహక ప్రాంతాల్లో సంచరించవద్దని మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి సూచించారు.


# ఇళ్లు నష్టపోయిన మత్స్యకారులను ఆదుకోవాలి



అనకాపల్లి, అక్టోబర్ 29 (అక్షర వెలుగు): తుఫాను కారణంగా గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు గ్రామంలో రేకు, పూరి గుడిసెలు తీవ్రంగా నష్టపోయాయి. వీరికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం నేతలు బుధవారం పూడిమడక గ్రామంలో పర్యటించారు. పూడిమడక తుఫాను భవనంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో తుఫాను వల్ల ఇబ్బందులుపడుతున్న మత్స్యకార కుటుంబాలను పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం అందచేస్తామని ప్రకటించింది ఒక్క బియ్యంతో కాకుండా మత్స్యకారులకు నిత్యావసర వస్తువులు బియ్యంతోపాటు పప్పులు నూనెలు వంటి నిత్యావసర వస్తువులు సరఫరా చేసి ఆదుకోవాలని కోరారు. తుఫాను కారణంగా తుఫానుకు ముందు మూడు రోజులు తుఫాన్ తర్వాత మూడు రోజులు వారం రోజులపాటు వేటసాగక అర్థాకలితో బతుకుతున్నారు వీరికి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్.రాము, పూడిమడక శాఖ కార్యదర్శి చాపల తాతయ్య, మైలపల్లి నూకరాజు, తెడ్డుకాసులు, మైలపల్లి నాయుడు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# మరో గిరిజన జిల్లాల ఏర్పాటు చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



విజయవాడ,అక్టోబర్29(అక్షరవెలుగు): పాలనా సౌలభ్యం, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని చింతూరు, రంపచోడవరం, పోలవరం డివిజన్‌లను కలిపి ప్రత్యేక గిరిజన జిల్లాగా ఏర్పాటు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి బుధవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ఈ ప్రాంతాలను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలనుకోవడం సరైంది కాదు అని అన్నారు. జిల్లాలు, మండళ్ల సరిహద్దుల పునర్విభజన కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం కొత్తగా రెండు కొత్త జిల్లాలను (మదనపల్లె, మార్కాపురం) ప్రతిపాదించినట్లు మీడియాలో వార్తలొచ్చాయని తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు చింతూరు, రంపచోడవరం, పోలవరం ప్రాంతాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు ప్రస్తానం లేకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. పైగా చింతూరు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఉపసంఘంతో చెప్పినట్లుగా వార్తలొచ్చాయన్నారు. ఈ రెండు రెవెన్యూ డివిజన్‌లతోపాటు, పోలవరం నియోజకవర్గాన్ని కూడా కలిపి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్నది అక్కడ గిరిజనుల వాంఛగా ఉంది అని తెలిపారు. మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్రంలో విస్తఅతంగా పర్యటించి ప్రజల నుండి వినతులు స్వీకరించకుండానే అక్కడక్కడ కొంతమంది అభిప్రాయాలు తీసుకొని పాక్షిక అభిప్రాయాలకు వచ్చినట్లుగా కనిపిస్తున్నదన్నారు. మరోసారి బహిరంగంగా ప్రజల అభిప్రాయాలు తీసుకొని సమగ్ర నివేదిక ఇవ్వాలని శ్రీనివాసరావు కోరారు.

# మున్నేరు వాగును పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం,అక్టోబర్29(అక్షరవెలుగు): జిల్లాలో కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద మున్నేరు వరద ప్రవాహాన్ని కలెక్టర్ అనుదీప్ బుధవారం పరిశీలించారు. మున్నేరులో వరద ప్రవాహం 15 అడుగులకు చేరడంతో పునరావాస కేంద్రాల ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను సంప్రదించాలని సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో బుధ,గురు వారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దీనికితోడు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

# శ్రీశైలం రహదారిలో కోతకు గురైన రోడ్డు

నాగర్ కర్నూల్,అక్టోబర్29(అక్షరవెలుగు): జిల్లా ఉప్పునుంతల మండలం లతిపూర్ సమీపంలో డిండి జలాశయం మత్తడి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. దీంతో జాతీయ రహదారి కోతకు గురి కావడంతో బుధవారం సాయంత్రం నుంచి అధికారులు రాకపోకలను నిలిపేశారు. శ్రీశైలం నుంచి హైదరాబాద్ వెళ్లాల్సిన వాహనాలను అచ్చంపేట మండలంలోని హాజీపూర్ నుంచి వంగూరు మండలం చింతపల్లి కొండారెడ్డిపల్లి మీదుగా మళ్లించారు. కోతకు గురైన జాతీయ రహదారిని నాగర్ కర్నూల్ ఎస్పీ పరిశీలించారు. దీనిపై జాతీయ విపత్తు నిర్వహణ సంస్థకు అధికారులు సమాచారం అందించారు. మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండ పోత వర్షాలు కురుస్తున్నాయి.

# పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను

- ♦రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది
- ♦ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం
- ♦పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి
- ♦నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం
- ♦సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం
- ♦పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు
- ♦ఏరియల్ సర్వే ద్వారా పరస్థితిని సమీక్షించిన సిఎం



కొనసీమ,అక్టోబర్29(అక్షరవెలుగు): మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం. ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను

- రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది
- ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం
- పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి
- నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం
- సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం
- పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు
- ఏరియల్ సర్వే ద్వారా పరస్థితిని సమీక్షించిన సిఎం



కొనసీమ,అక్టోబర్29(అక్షరవెలుగు): మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం. ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# తుఫాన్‌లకు ముందే పేర్ల జాబితా సిద్ధం

### మొంథా పేరును సూచించిన థాయిలాండ్

అమరావతి,అక్టోబర్29(అక్షరవెలుగు):మొంథా.. తుఫాను కారణంగా ఏపీ అతలాకుతలం అవుతోంది. ఇప్పటికే తీరం దాటిన తుఫాను క్రమంగా బలహీనపడుతోంది. తాజా తుఫానుకు థాయ్‌లాండ్ దేశం మొంథా అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. హిందూ మహాసముద్రం ఉత్తర భాగంలో జనించే తుఫాన్లకు మొత్తం 13 దేశాలు పేర్లు పెడుతుంటాయి. ఇందుకోసం ముందస్తుగానే పేర్లతో కూడిన జాబితాను రెడీ చేశాయి. తుఫాన్లు, వాటి ప్రభావాలు, జరిగిన నష్టం తదితర విషయాలను పక్కాగా ముదింపు వేసి, సమాచారం సేకరించి పెట్టుకునేందుకు వీలుగా శాస్త్రవేత్తలు తుఫాన్లకు పేర్లు పెట్టే సంప్రదాయానికి తెరతీశారు. అయితే, తుఫాను తీవ్రతకు, దానికి పెట్టే పేరుకు ఎలాంటి సంబంధం ఉండదు. కేవలం వాటిని ఓ క్రమపద్ధతిలో గుర్తించి, అవసరమైన సమయాల్లో అలర్టులు జారీ చేసేందుకు వీలుగా పేర్లను కేటాయిస్తారు. తుఫాన్లకు పేర్లు నిర్ణయించే ప్రక్రియను భారత వాతావరణ శాఖ పర్యవేక్షిస్తుంది. తుఫాన్లకు పెట్టాల్సిన పేర్లను ఆయా దేశాలు ముందుగానే నిర్ణయిస్తాయి. వీటితో కూడిన జాబితా ఎల్లప్పుడూ రెడీగానే ఉంటుంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, థాయ్‌లాండ్.. ఇలా హిందూమహా సముద్ర ప్రాంతంలోని 13 దేశాలు ఈ పేర్లను నిర్ణయిస్తాయి. లిస్టులోని పేర్లను క్రమపద్ధతిలో తుఫాన్లకు కేటాయిస్తారు. బంగాళాఖాతం లేదా అరేబియా సముద్రంలో వాయుగుండం మొదలై గాలుల వేగం గంటకు 62 కిలోమీటర్లకు చేరినప్పుడు భారత వాతావరణ శాఖ.. జాబితాలోని తదుపరి పేరును ముందుగా అనుకున్న ప్రకారం కేటాయిస్తుంది. ఆ తరువాత వచ్చే తుఫానుకు లిస్టులోని తరువాతి పేరును ప్రకటిస్తారు. ఇక తుఫాన్ పేర్ల లిస్టు ప్రకారం, ఉత్తర హిందూ మహాసముద్ర ప్రాంతంలో (బంగాళాఖాతం, అరేబియా సముద్రం) భవిష్యత్తులో వచ్చే తుఫానుకు సెన్యార్ అని పేరు పెడతారు. ఈ పేరును యూఏఈ నిర్ణయించింది. ఒకసారి వాడిన పేరును మరోసారి వినియోగించరు. మొంథా తుఫాను బంగాళాఖాతంలో మొదలైంది. తొలుత అల్పపీడనంగా మొదలై, క్రమంగా బలం పుంజుకుని తీవ్ర తుఫానుగా మారింది. ఏపీ తీరంవైపు దూసుకొస్తుందని, 28న తీరాన్ని తాకుతుందని భారత వాతావరణ శాఖ ముందే ప్రకటించింది. ఈ మేరకు ఎప్పటికప్పుడు ప్రమాద తీవ్రతను బట్టి హెచ్చరికలను జారీ చేసింది.

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు

## ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలి

### కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటి సిఎం పవన్

అమరావతి, అక్టోబర్29(అక్షరవెలుగు): మొంథా తుపాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఏపీ డిప్యూటీ సీం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయిని.. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.



## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత రేషన్

### అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం

అమరావతి,అక్టోబర్29(అక్షరవెలుగు):తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. తుపాను బాధిత కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలని ఆదేశించింది. నిత్యావసర సరుకుల పంపిణీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించిన విధంగా అధికార యంత్రాంగం నిత్యావసరాలను సమకూర్చిందని చెప్పారు. బియ్యం 25 కేజీలు (మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు), కందిపప్పు కేజీ, పామాయిల్ ఒక లీటర్, ఉల్లిపాయలు కేజీ, బంగాళాదుంపలు కేజీ, పంచదార కేజీ చొప్పున అందిస్తారన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలను అనుసరించి ఆ శాఖ అధికార యంత్రాంగం అన్ని రేషన్ షాపులకు వీటిని చేర్చిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని 14,415 రేషన్ షాపుల్లో 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3424 మెట్రిక్ టన్నుల పంచదారతో పాటు ఇతర నిత్యావసరాలను పంపిణీకి సిద్ధంగా ఉంచారన్నారు. నిత్యావసరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి సత్య అనగాని సహాయ చర్యలను, ఆహారం, నిత్యావసరాల పంపిణీని సమన్వయం చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

# మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

### సిద్దిపేట, హన్మకొండ, ములుగులకు వర్తింపు

హైదరాబాద్,అక్టోబర్29(అక్షరవెలుగు): మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నదులు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. రహదారులపై నీరు చేరి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, వర్షపాతం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నిర్ణయానికి లోబడుతాయి. అలాగే వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. హన్మకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో వాగులు పొంగి రహదారులు తెగిపోయాయి. కొందరు గ్రామాలు రోడ్డు మార్గం ద్వారా సంబంధాలు కోల్పోయాయి. స్థానిక ఎన్‌డీఆర్‌ఎఫ్, ÷ర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

# మరో 51మంది మావోల లొంగుబాటు

**రాయ్‌పూర్,అక్టోబర్29(అక్షరవెలుగు): ఛత్తీస్‌గఢ్‌లోని** బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్‌ఓఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్‌పి తెలిపారు. 2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# రానున్న నాలుగు రోజులు చాలా కీలకం

### ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్న మంత్రి సత్యకుమార్

**అమరావతి,అక్టోబర్29(అక్షరవెలుగు):**మొంథా తుఫాను దృష్ట్యా రాబోయే నాలుగు రోజులు చాలా కీలకమైనవని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యా, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మొంథా తుఫానుతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. పై నుంచి కింది స్థాయి అధికారుల వరకు సీఎం చంద్రబాబు నిరంతరం ముందస్తుగా అప్రమత్తం చేశారని వివరించారు. సీఎం చంద్రబాబు ఆర్టీజీఎస్‌లో కూర్చుని తుఫాన్ పరిస్థితులపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ.. అధికారులకి తగిన ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. తుఫాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా సీఎం చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకున్నారని చెప్పుకొచ్చారు. పెద్ద విపత్తు నుంచి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు కాపాడారని ఉద్ఘాటించారు. సీఎం చర్యలతో ప్రజలు అంతా ఊపిరి పీల్చుకుంటున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సైతం ఢిల్లీలోనూ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సహకారం అందించారని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడూ చర్యలు తీసుకోవడం ద్వారా తుఫాను విపత్తు నుంచి ఏపీని కాపాడారని నొక్కిచెప్పారు మంత్రి సత్యకుమార్ యాదవ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 2555 మంది గర్భిణులను ఆస్పత్రులకు తరలించి ప్రసవం కోసం వైద్యం అందించామని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రాంతాల్లో మందుల కొరత లేకుండా వైద్యా, ఆరోగ్యశాఖ చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్లోరినేషన్ చేస్తూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో 671 అంబులెన్సులు, 885.. 104 సంచార వాహనాలను అందుబాటులో ఉంచామని వెల్లడించారు. ప్రజలు వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రజలు కాచి వడబోసిన నీటినే తాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

# షుగర్ ఉన్నవారు.. చెరుకు రసం తాగొచ్చా..



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** ఎండాకాలం వచ్చిందంటే చాలు అందరికీ తిప్పలు మొదలవుతూ ఉంటాయి. ఎందుకంటే ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు ఎంతో మంది ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఇక మండే ఎండలకు ఇంటి నుంచి కాలు బయటపెట్టాలంటేనే భయపడిపోతూ ఉంటారు. కానీ ఏం చేస్తాం తప్పని పరిస్థితుల్లో ఉద్యోగమో.. లేదంటే ఇతర పనులను మీద బయటకు వెళ్లాల్సిందే. దీంతో ఎండా కాలంలో బయటికి వెళ్ళినప్పుడు ఉపశమనం కోసం ఏదో ఒకటి తాగడం లాంటివి చేస్తూ ఉంటారు. ఇలా ఎండాకాలం లో ఎక్కడికి వెళ్తున్నా అందుబాటులో ఉండే పానీయం ఏదైనా ఉంది అంటే అది చెరుకు రసం అని చెప్పాలి. రోడ్డు వెంట వెళ్తుంటే ప్రతిచోట ఇలా చెరుకు రసం బండ్లు కనిపిస్తూ ఉంటాయి. ఈ క్రమం లోనే ఇలా ఎండ వేడిని తట్టుకునేందుకు కాస్త ఉపశమనాన్ని పొందేందుకు ఎంతో మంది చెరుకు రసం తాగడం లాంటివి చేస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. అయితే కొంతమంది మాత్రం చెరుకు రసం తాగడానికి భయపడిపోతూ ఉంటారు. వాళ్లే ఇక మధుమేహంతో బాధపడుతున్న వారు. సాధారణంగా చెరుకు రసంలో తీపి ఎక్కువగా ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమం లోనే అటు షుగర్ తో బాధ పడుతున్న వారు చెరుకు రసం తాగొచ్చా లేదా అని ఎప్పుడూ అనుమాన పడుతూ ఉంటారు. ఈ అనుమానం తోనే కొన్నిసార్లు తాగకుండా సైలెంట్ గానే ఉండి పోతారు. అయితే మధుమేహం ఉన్నవారు చెరుకు రసం తాగొచ్చా అంటే అసలు వద్దంటున్నారు వైద్య నిపుణులు. ఇవి జ్యూస్ తాగినప్పుడు మధుమేహం లేని వారిలో కూడా షుగర్ లెవెల్స్ స్వల్పంగా పెరిగినట్లు అధ్యయనం లో తేలింది అంటూ చెబుతున్నారు. చెరుకు రసంతో పలు ఉపయోగాలు ఉన్నప్పటికీ దయాబెటిస్తో బాధపడుతున్న వారు మాత్రం దానికి దూరంగా ఉండటమే మంచిది అని సూచిస్తున్నారు.

# నిద్ర పట్టకపోతే కంటి ఆరోగ్యం షెడ్డుకే..?



**(అక్షర వెలుగు): అక్టోబర్ 30:** మనం సరిగ్గా నిద్రపోతున్నారో లేదో ముందుగా చెక్ చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే కంటి ఆరోగ్యానికి సరైన నిద్ర అవసరం. మనం రోజంతా ఎన్ని పనులు చేసినా, ఎంత బిజీగా ఉన్నా రాత్రిపూట బాగా నిద్రపోవాలి. తగినంత నిద్ర లేనప్పుడు శరీరంలో అనేక రకాల సమస్యలు వస్తాయి. నిద్ర మొత్తం ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. నిద్ర కంటి ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందని చాలా మందికి తెలియదు. శరీరంలోని మిగిలిన భాగాల మాదిరిగానే, కళ్ళకు విశ్రాంతి మరియు పునరుజ్జీవనానికి సమయం కావాలి. నిద్రపోతున్నప్పుడు కళ్లు తాజాగా ఉంటాయి. ఇది మంచి దృష్టి మరియు కంటి పనితీరులో సహాయపడుతుంది. ఈ రాత్రి ప్రక్రియలో రోజంతా పేరుకుపోయిన దుమ్ము, అలెర్జీ కారకాలు మరియు చికాకులను బయటకు పంపడానికి కళ్లను లూబ్రికేట్ చేయడం ఉంటుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల కంటి సమస్యలు వస్తాయి. వాటిలో ఒకటి డ్రై ఐ సిండ్రోమ్. తగినంత నిద్ర లేకపోవడం వల్ల కళ్లు హైడ్రేట్‌గా ఉండే అవకాశాలు తగ్గుతాయి. ఇది చికాకు, కళ్ళు ఎర్రబడటం, పొడిబారడం వంటి బాధించే సమస్యలను కలిగిస్తాయి. వీటితో పాటు దృష్టి లోపం కూడా రావచ్చు. నిద్ర లేకపోవడం వల్ల తలెత్తే మరో సమస్య ఫ్లాపీ ఐలిడ్ సిండ్రోమ్. కళ్లకు తగినంత విశ్రాంతి లభించనప్పుడు వచ్చే సమస్య ఫ్లఫీ ఐలిడ్ సిండ్రోమ్. ఈ రుగ్మత నిద్రపోతున్నప్పుడు కనురెప్పలలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. సహజ రక్షణ విధానాలకు భంగం కలిగించడం, చికాకు మరియు కార్నియల్ రాపిడికి దారి తీస్తుంది. నిద్ర నాణ్యత, కంటి చూపు మధ్య మరొక ప్రత్యక్ష లింక్ ఏమిటంటే, నిద్ర లేకపోవడం కంటి లెన్స్‌ను కేంద్రీకరించడానికి బాధ్యత వహించే కండరాలను బలహీనపరుస్తుంది. ఇది ట్రాన్సియెంట్ మయోపియా, షార్ట్ టర్మ్ దగ్గరి చూపు వంటి దృష్టి సమస్యలకు దారితీస్తుంది. సుదూర వస్తువులను స్పష్టంగా చూసే సామర్థ్యాన్ని


# మూత్రం పసుపు రంగులో వస్తే..?



**(అక్షర వెలుగు): అక్టోబర్ 30:** మానవ శరీరంలో చాలా ముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు కూడా ఒకటి. ఇది మన శరీరంలోని రక్తం నుండి మురికిని అదనపు ద్రవాలను సైతం ఫిల్టర్ చేయడానికి ఉపయోగ పడుతుంది. అలాగే రక్తపోటు ఎర్ర రక్త కణాలను నియంత్రించే హార్మోన్లను కూడా ఉత్పత్తి చేస్తుంది. అందుకే మన శరీరంలో చాలా ముఖ్యమైనవిగా చెబుతూ ఉంటారు. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ఆకలి లేకపోవడం, పాదాలు వాయడం, దురద చర్మం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తక్కువ మూత్రవిసర్జన వంటి లక్షణాలు ఉంటాయి అలాగే పసుపు మూత్రం కూడా వచ్చినట్టుగా అనిపిస్తుంది. మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉండాలి అంటే మనం డైట్ లో మూత్రపిండాలను శుభ్రపరిచే ఆహారాలను సైతం తీసుకోవలసి ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల పనితీరు కూడా మెరుగుపడుతుంది. దీనివల్ల మన శరీరంలో ఉండే విష పదార్థాలు కూడా బయటకి రావడానికి సహాయపడుతుంది. అలాంటి వాటిలో కూరగాయలు మూత్రపిండాలలోని విషయాన్ని సైతం తొలగించడానికి చాలా ఉపయోగపడుతుంది. ఫైబర్ పుష్కలంగా ఉండేటువంటి వాటిని తినడం వల్ల మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడానికి సహాయ పడతాయట. ముఖ్యంగా క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రోకలీ వంటి వాటిని తినాలి. స్ట్రాబెర్రీ ,బ్లూబెర్రీ ఇతరత్రా బెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మూత్రపిండాలు ఆరోగ్యానికి సహాయపడతాయి. అలాగే కిడ్నీ కణజాలానికి హాని కలిగించే ఆక్సికరన నుంచీ బయటపడేలా చేస్తుంది. ఆకుకూరలలో బచ్చలాకుకూర, మెంతికూర ఇతరత్రా ఆకుకూరలలో విటమిన్లు ఖనిజాలు చాలా పుష్కలంగా ఉంటాయి. ఇవి మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. నారింజ ,నిమ్మ ,ద్రాక్ష పండు వంటి వాటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది మూత్రపిండంలో రాళ్లు పడకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. సిట్రిక్ పండ్లను తాజా పండ్లుగా తినడమే చాలా మంచిది.

# రోజూ కివి తింటే ఎన్ని ప్రయోజనాలో..

◆ కంటి చూపు.. ◆ రోగనిరోధక శక్తి..
◆మలబద్ధకం హృదయాన్ని ◆ఆరోగ్యంగా ఉంచుతుంది..



**(అక్షర వెలుగు): అక్టోబర్ 30:** ప్రజలు తమ డైట్ లో కచ్చితంగా పండ్లను చేర్చుకోవాలని వైద్యనిపుణులు చెబుతుంటారు. పండ్లను తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని చెబుతారు. నిజానికి, పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అయితే పండ్లలో కూడా కొన్ని పండ్లను పోషకాల నిధిగా చెబుతారు. ఈ పండ్లలో ఒకటి కివి. ఇది రుచిలో తియ్యగా, పుల్లగా ఉంటుంది. అందుకే చాలామంది దీన్ని ఎక్కువగా ఇష్టపడతారు. అయితే తియ్యగా, పుల్లగా ఉంటే ఈ కివీ అనేక తీవ్రమైన వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అయితే ఈ రోజూ కివి పండును ఎంత మోతాదులో తినాలి, దాని ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. కివితో కలిగే ప్రయోజనాలు.. కివిలో పొటాషియం, ఫైబర్, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఇ, పాలీఫెనాల్స్ పుష్కలంగా లభిస్తాయి. అలాగే కివిలో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండు అమృతం లాంటిది. అంతే కాదు అనేక వ్యాధులను నివారించడంలో ఈ పండు సంజీవనిలా పనిచేస్తుంది. కంటి చూపును మెరుగుపరచడానికి కివి ఎంతగానో ఉపయోగ పడుతుందంటున్నారు నిపుణులు. రోజువారి డైట్ లో కివీని చేర్చుకుంటే చూపు మందగించే సమస్య నుంచి బయటపడతారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు రోజుకు ఒక కివీని తినాలంటున్నారు నిపుణులు. కివిలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం.. మలబద్ధకం, అజీర్ణం, కడుపు నొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నట్లయితే ప్రతిరోజు కివీని తినడం మర్చిపోవద్దు. రోజుకు 2-3 కివీస్ తింటే మలబద్ధకం సమస్య నుండి బయటపడవచ్చని చెబుతున్నారు నిపుణులు. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.. కివీని రోజూ తీసుకోవడం వల్ల మీ గుండె చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే పీచు, పొటాషియం చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించి ధమనులను బలోపేతం చేస్తాయి.

# మడమల పగుళ్లకు కొబ్బరి నూనె..

**(అక్షర వెలుగు): అక్టోబర్ 30:** పాదాలను శరీరానికి పునాదిగా పరిగణిస్తారు. మొత్తం శరీరం బరువు పాదాలపైనే ఉంటుంది. మన శరీరాన్ని కదిలించేది పాదాలు. అందుకే పాదాల సంరక్షణ చాలా ముఖ్యం. పొడి వాతావరణంలో మడమల పగుళ్ల సమస్య సాధారణం. మహిళలు ఎక్కువగా ఈ సమ్యతో బాధపడతారు. తేమ లేకపోవడం, విటమిన్ లోపం, మధుమేహం, థైరాయిడ్, ఊబకాయం, 60 ఏళ్లు పైబడిన వారు మడమల పగుళ్ల సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. మీరు కూడా పగిలిన మడమల సమస్యతో పోరాడుతూ ఉంటే, అది జన్యుపరమైన లేదా ఆరోగ్య కారణాల వల్ల కావచ్చు. దీనికి కారణం, నివారణ మార్గాలను ఇక్కడ తెలుసుకుందాం.. పాదాల పట్ల అజాగ్రత్తగా ఉండటం వల్ల సాధారణంగా మడమల పగుళ్ల సమస్య పెరుగుతుంది. చెప్పులు లేదా ఓపెన్ షూలను ఉపయోగించడం వల్ల కూడా మడమల పగుళ్లు ఏర్పడతాయి. చాలా సార్లు పాదాల మడమలలో లోతైన పగుళ్ల కారణంగా భరించలేని నొప్పిని ఎదుర్కోవలసి ఉంటుంది. మీ పాదాల చర్మం తరచుగా పొడిగా మారుతుంది. పొడిబారినప్పుడు, అది మడమల పగుళ్లకు కారణం అవుతుంది. శరీరంలో తేమ లేకపోవడం వల్ల, సజీవ కణాలు గట్టిపడతాయి. మడమల ప్రాంతంలో చనిపోయిన కణాలు పెరుగుతాయి. మీ చర్మానికి యవ్వనాన్ని, తాజాదనాన్ని తీసుకురావడానికి, వారానికి ఒకసారి మీ పాదాలకు ఇంట్లోనే పెడిక్యూర్ చేసుకోండి. గోరువెచ్చని నీటిలో పాదాలను ముంచడం వల్ల మడమల చర్మం మృదువుగా మారుతుంది. మృతకణాలను తొలగించడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ మీ పాదాలు, మడమల సరైన సంరక్షణ కోసం ప్రతిరోజూ స్నానానికి ముందు మీ పాదాలను స్వచ్ఛమైన బాదం నూనెతో మసాజ్ చేయండి. స్నానం చేసిన తర్వాత, పాదాలు తడిగా ఉన్నప్పుడే క్రీమ్ అప్లై చేయండి. ఇది పాదాలపై తేమను నిలుపుదల చేస్తుంది. ఫుట్ క్రీమ్‌తో మీ పాదాలను సర్క్యులర్ మోషన్‌లో తేలికగా మసాజ్ చేయండి. ఇది మీ పాదాలను మృదువుగా ఉంచుతుంది. మడమల పగుళ్ల సమస్యను నివారిస్తుంది. పాదాల సమస్యలకు తేనె సహజ నివారణగా పనిచేస్తుంది. తేనెలో యాంటీ బాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి పగిలిన మడమలను శుభ్రం చేస్తాయి. పగిలిన మడమలకు సహజంగా చికిత్స చేస్తాయి. పగిలిన మడమల కోసం సహజ చికిత్స మీ వంటగదిలో కూడా అందుబాటులో ఉంది. నిమ్మకాయను కోసి అందులో సగం తీసుకుని అందులో పంచదార కలిపి మడమల మీద మెత్తగా రుద్ది తర్వాత శుభ్రమైన మంచినీటితో మడమలను కడగాలి. వారానికి రెండుసార్లు ఈ ప్రక్రియను అనుసరించడం వల్ల మంచి సానుకూల ఫలితాలు వస్తాయి. మడమల పగుళ్లకు కొబ్బరి నూనె దివ్యౌషధంలా పనిచేస్తుంది



# ఖాళీ కడుపుతో ఎన్ని గ్లాసుల నీళ్లు తాగడం మంచిది..



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవడం చాలా ముఖ్యం. ఈ ఆరోగ్యకరమైన అలవాట్లలో ఒకటి ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం.ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం వల్ల జీర్ణక్రియ ప్రక్రియ మెరుగుపడుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన మురికి సులభంగా తొలగిపోతుంది. ఇది మాత్రమే కాదు, ఇతర వ్యక్తులతో పోలిస్తే ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నీరు తాగే వారిలో కిడ్నీ, రాళ్ల సమస్యలు తక్కువగా కనిపిస్తాయి. శరీరం ఆరోగ్యంగా ఉండటానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, మనం ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నీళ్లు తాగాలి. అయితే ఖాళీ కడుపుతో ఎన్ని గ్లాసుల నీళ్లు తాగడం వల్ల ప్రయోజనం ఉంటుందనే ప్రశ్న తరచుగా చాలామంది ప్రజల మదిలో మెదులుతుంది. చాలామంది ఉదయం నీళ్లు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి చెబుతుంటారు. అయితే ఇప్పుడు మనం ప్రతిరోజు ఉదయాన్నే ఎన్ని గ్లాసుల నీళ్లు తాగాలో తెలుసుకుందాం. మీరు ఉదయం నిద్రలేచిన వెంటనే మొదట చేయవలసిన పని మీ పళ్ళు తోముకోవడం, మీకు టీ తాగే అలవాటు ఉంటే, దానికి బదులుగా నీరు తాగటం అలవాటు చేసుకోండి. ఉదయం నిద్ర లేవగానే కనీసం 2-3 గ్లాసుల నీళ్లు తాగాలి. మీరు ఒకేసారి ఎక్కువ నీళ్లు తాగలేకపోతే, ఒక గ్లాసు నీటితో ప్రారంభించండి. క్రమంగా కొన్ని రోజుల్లో 2 - 3 గ్లాసుల నీళ్లు తాగడం ప్రారంభించండి. మీరు ఉదయాన్నే తాగు నీటిని గోరువెచ్చగా చేయండి. ఇది మీ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. గోరువెచ్చని నీటిని తాగడం వల్ల మీ జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా రోగనిరోధక శక్తిని కూడా బలపరుస్తుంది. వేడి నీటిని తాగడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ చురుగ్గా ఉంటుంది. అయితే నీళ్లు తాగిన తర్వాత కనీసం అరగంట వరకు ఏమి తినకూడదు లేదా తాగకూడదు అని గుర్తుంచుకోండి.

# తుఫాన్‌తో విద్యుత, రవాణాకు తీవ్ర నష్టం

## సత్వర చర్యలతో విద్యుత్ పునరుద్ధరణ

## అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్న

**అమలాపురం, అక్టోబర్ 29 (అక్షర వెలుగు):** మొంథా తుపాను తీవ్రత ఊహించినంతగా లేకపోయినప్పటికీ విద్యుత్తు సరఫరా, రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈదురు గాలుల వల్ల కోనసీమ జిల్లావ్యాప్తంగా 300 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వాటి పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై నేలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి రాకపోకలు పునరుద్ధరించినట్టు చెప్పారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలు యథావిధిగా సాగించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు నిర్వహించి 10,150 మందికి ఆశ్రయం కల్పించినట్టు చెప్పారు. వీరిలో కుటుంబానికి రూ.3 వేల చొప్పున, ఒంటరి సభ్యులకు రూ.1000 చొప్పున పరిహారం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు చెప్పారు. సమావేశంలో మొంథా తుపాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి.విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎంపీ జి.హరీష్ మాధుర్, ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, నిమ్మకాయల చినరాజప్ప, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు, డీఆర్‌వో కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

# జుట్టు సమస్యలతో విసుగెత్తిపోతున్నారా..?



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** మండుతున్న ఎండల నుండి ఉపశమనం పొందాలనుకునే మనందరికీ సబ్జా నీరు చక్కటి పరిష్కారం.. ఈ సబ్జా గింజలను నీటిలో నానబెట్టి ఆ నీటిని తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. రోజూ ఉదయాన్నే సబ్జా గింజలు నానబెట్టిన నీటిని తాగడం అలవాటు చేసుకుంటే జుట్టు సమస్యలన్నీ తొలగిపోతాయి.. నల్లని జుట్టును పొందవచ్చు. వికారంగా, వాంతి వచ్చే విధంగా ఉంటే సబ్జా గింజల పానీయం తాగడం ఉత్తమం. గొంతు మంట, దగ్గు, ఆస్తమా, తలనొప్పి, జ్వరం వంటి ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. ఈ మధ్యకాలంలో అందరినీ వేధిస్తున్న సమస్య జుట్టు రాలడం.. ఈ సమస్య ఉన్నవారు రోజూ ఉదయాన్నే సబ్జా వాటర్ తాగడం అలవాటు చేసుకుంటే ఖచ్చితంగా జుట్టును రూట్ నుంచి దృఢపరుస్తుంది. ఈ నివారణకు ఈరోజు ఒక చెంచా సబ్జా గింజలను ఒక గ్లాసు నీటిలో వేసి కనీసం 30 నిమిషాలు నాననివ్వండి, ఆపై ఆ నీటిలో ఒక చెంచా నెయ్యి మరియు సగం నిమ్మరసం వేసి తాగాలి. ఈ తరహా డ్రింక్ ను రెగ్యులర్ గా తాగడం వల్ల జుట్టు సమస్యలే కాకుండా గుండెల్లో మంట, అజీర్ణం వంటి ఆరోగ్య సమస్యలను కూడా తగ్గించుకోవచ్చు. పోషక విలువలున్న సబ్జా గింజలు కాస్త గట్టిగానే ఉంటాయి..కానీ ఈ గింజల్లో పీచు, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి..ప్రత్యేకంగా ఇవి బరువు తగ్గడంలో సహాయపడతాయి. ఈ సబ్జా గింజల పానీయం కేవలం చలవ చేయడం మాత్రమే కాదు మన ఒంటికి ఎంతో మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తుంది. అధిక బరువు, మలబద్ధకం, మధుమేహం, డీహైడ్రేషన్, శ్వాసకోస వ్యాధులు ఇలా చాలా వాటికి సబ్జా గింజలు మంచి మందుగా పనిచేస్తాయి. సబ్జా గింజల్లో శరీరానికి అవసరమైన ఫ్యాటీ యాసిడ్లు, పీచు పదార్థం సమృద్ధిగా ఉంటాయి. సబ్జా గింజల పానీయం తాగితే మహిళలకు ఫోలేట్, నియాసిన్, విటమిన్ ఇ వంటి పోషకాలు లభిస్తాయి. ఇవి వారికి ఎంతగానో అవసరం. సబ్జా గింజలు చర్మానికే కాదు జుట్టుకు కూడా మేలు చేస్తాయి. దీనిలో విటమిన్ 'కె', బీటా కెరోటిన్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి వెంట్రుకలు, కుదుళ్లు దృఢంగా మారేలా చేస్తాయి. అలాగే ఇవి కురులకు పోషణను అందించి పట్టులా, మృదువుగా మారేలా చేస్తాయి. సబ్జా గింజలను రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే జుట్టు రాలే సమస్య నుంచి కూడా విముక్తి పొందచ్చంటున్నారు నిపుణులు.

# మహిళల ప్రపంచకప్ సెమీఫైనల్‌లో సఫారికా - ఇంగ్లాండ్ మధ్య తలపడి పోరు



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** కేప్‌టౌన్ : మహిళల ప్రపంచకప్ క్రికెట్ టోర్నీలో ఈరోజు జరగబోయే తొలి సెమీఫైనల్ పోరు సఫారికా, ఇంగ్లాండ్ జట్ల మధ్య అత్యంత ఆసక్తికరంగా మారింది. గత మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ చేత సఫారికా 69 పరుగుల తేడాతో పరాజయం పొందింది. ఆ ఓటమి మచ్చను తుడిచేయాలని సఫారికా జట్టు నిశ్చయించుకుంది. ఈ సీజన్‌లో సఫారికా జట్టు మంచి ఆటతీరు ప్రదర్శించింది. బౌలింగ్ విభాగంలో ఖయా మినీ, లారా వోల్వార్ట్‌ల ప్రదర్శన జట్టుకు బలం చేకూర్చింది. మరోవైపు ఇంగ్లాండ్ జట్టు కూడా చక్కటి ఫామ్‌లో ఉంది. టాప్ ఆర్డర్‌లో నైట్, సివర్-బ్రంట్ వంటి ఆటగాళ్లు స్థిరమైన ఆటతీరుతో జట్టుకు శక్తినిస్తున్నారు. మ్యాచ్ జరగబోయే వేదిక కేప్‌టౌన్ మైదానం కావడంతో, స్థానిక అభిమానులు తమ జట్టుకు మద్దతుగా పెద్ద సంఖ్యలో చేరుతున్నారు. వాతావరణం ఆడటానికి అనుకూలంగా ఉండడంతో ఉత్కంఠ భరితమైన పోటీ జరిగే అవకాశం ఉంది. సఫారికా జట్టు ఆటగాళ్లు ఈసారి తమ పిచ్ పరిజ్ఞానం, స్థానిక పరిస్థితులను ఉపయోగించుకొని ప్రతీకారం తీర్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఇంగ్లాండ్ జట్టు తన గత విజయ శకలాన్ని కొనసాగించాలని చూస్తోంది. ఈ పోరులో విజయం సాధించిన జట్టు ఫైనల్‌కు ప్రవేశిస్తుంది. ఈ సెమీఫైనల్ ద్వారా మహిళల క్రికెట్ అభిమానులు మరొక అద్భుతమైన పోరును వీక్షించబోతున్నారు.

## భారత్ - ఆస్ట్రేలియా తొలి టీ20 పోరు: ప్రపంచకప్‌కు ముందరి తాత్కాలిక పరీక్ష



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** కేన్బెరా : భారత్ మరియు ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి పోరు ఈరోజు కేన్బెరాలోని మానుకా ఓవల్ మైదానంలో ప్రారంభమవుతోంది. రాబోయే టీ20 ప్రపంచకప్‌కు ఇది ప్రధానంగా సన్నాహక సిరీస్‌గా భావిస్తున్నారు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇస్తూ భారత జట్టు కొత్త కాంబినేషన్‌లను పరీక్షించబోతోంది. భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తుండగా, అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్, రియాన్ పరాగ్ వంటి యువ ఆటగాళ్లు కీలక పాత్ర పోషించనున్నారు. ఆస్ట్రేలియా జట్టులో కూడా ప్యాట్ కమ్మిన్స్ నేతృత్వంలో కొత్త క్రీడాకారుల్ని పరిశీలిస్తున్నారు. రెండు జట్లు కూడా ఫీల్డింగ్, బౌలింగ్ విభాగాల్లో కొత్త వ్యూహాలను ఉపయోగించేందుకు సిద్ధమయ్యాయి. పిచ్ బౌన్సీగా ఉండటం వల్ల ఫాస్ట్ బౌలర్లకు మేలు కలగొచ్చు. మరోవైపు స్పిన్ బౌలర్లు మధ్య ఓవర్లలో మైదానాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉంది. వాతావరణం ఆడటానికి అనుకూలంగా ఉండటంతో హై స్కోరింగ్ మ్యాచ్‌కి అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ సిరీస్ ఫలితం పెద్దగా ప్రాముఖ్యం కలిగించకపోయినా, భవిష్యత్తు జట్టు సమీకరణలు నిర్ణయించడంలో కీలకపాత్ర పోషించనుంది. భారత జట్టు కోసం యువత ప్రదర్శన ఎలా ఉంటుందో అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు

## లామెలో బాల్ తిరిగి ఫిట్‌గా బరిలోకి దిగుతున్నాడు



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** మియామి : అమెరికా ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ లీగ్‌లో చార్లెట్ హార్నెట్స్ జట్టు స్టార్ ఆటగాడు లామెలో బాల్ తిరిగి మైదానంలోకి అడుగుపెట్టబోతున్నాడు. కొన్ని వారాల క్రితం నడుము గాయం కారణంగా ఆడలేకపోయిన అతను, పూర్తిగా కోలుకున్నట్లు జట్టు వైద్యులు ధృవీకరించారు. ఈరోజు మియామి హీట్ జట్టుతో జరగబోయే మ్యాచ్‌లో బాల్ పాల్గొననున్నాడు. లామెలో బాల్ తిరిగి రావడంతో జట్టులో ఉత్సాహం నెలకొంది. అతని చురుకైన ఆటతీరు, దూకుడు దాడులు, వేగవంతమైన పాస్‌లు జట్టుకు మళ్లీ పాత బలం తెచ్చిపెడతాయని అభిమానులు ఆశిస్తున్నారు. గత సీజన్‌లో అతను అనేక కీలక మ్యాచ్‌లలో జట్టును విజయతీరాలకు చేర్చాడు. చార్లెట్ హార్నెట్స్ ఈ సీజన్‌లో ఇప్పటివరకు కొంత వెనుకబడి ఉన్నా, బాల్ తిరిగి రావడంతో విజయ పథంలో నడుస్తారని జట్టు కోచ్ తెలిపారు. మియామి హీట్ బలమైన ప్రత్యర్థి అయినా, లామెలో ఫిట్‌గా ఉన్నప్పటి ఆటతీరుతో హార్నెట్స్ గెలుపు అవకాశాలు పెరిగాయి. బాల్ స్వయంగా తన గాయానంతరం చేసిన ప్రాక్టీస్ సెషన్లలో బలంగా కనిపించాడు. అభిమానులు ఈ పోటీలో అతని పునరాగమన ప్రదర్శనను ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## జాతీయ జట్టులోకి తిరిగి దారి చూసే షార్దుల్ ఠాకూర్



**ముంబై అక్టోబర్ 29, 2025 (అక్షరవెలుగు):** : ముంబై : భారత క్రికెట్ ఆల్‌రౌండర్ షార్దుల్ ఠాకూర్ మరోసారి జాతీయ జట్టులో స్థానం సంపాదించాలనే లక్ష్యంతో కఠిన సాధనలో నిమగ్నమయ్యాడు. ఇటీవల జరిగిన దేశీయ టోర్నీల్లో ఆయన చూపించిన ప్రదర్శన ఎంపికదారుల దృష్టిని ఆకర్షిస్తోంది. గాయాలు, ఫామ్ లోపం కారణంగా కొంతకాలంగా జట్టుకు దూరమైనా, ఇప్పుడు మళ్లీ తన ప్రతిభను నిరూపించేందుకు సిద్ధమవుతున్నాడు. ఠాకూర్ మాట్లాడుతూ, తన లక్ష్యం 2027 వన్డే ప్రపంచకప్‌లో భారత్ తరపున మళ్లీ ఆడడమేనని చెప్పాడు. దానికి తగిన విధంగా ఫిట్‌నెస్, బౌలింగ్, బ్యాటింగ్ అంశాలపై సమాన దృష్టి పెడుతున్నానని వివరించాడు. ఆల్‌రౌండర్‌గా జట్టుకు సమతుల్యత తీసుకురావగలననే నమ్మకంతో ఉన్నానని ఆయన చెప్పాడు. ముంబై జట్టుతో ప్రాక్టీస్ సెషన్లలో షార్దుల్ బౌలింగ్ వేగం, లైన్-లెంగ్త్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాడు. అతని అద్భుత ప్రదర్శన రంజీ ట్రోఫీ సీజన్‌లో స్పష్టంగా కనిపించింది. క్రమశిక్షణతో కూడిన ఆటతీరు కొనసాగిస్తే, రాబోయే అంతర్జాతీయ సిరీస్‌లలో ఆయనకు అవకాశం లభించే అవకాశం ఉందని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. జట్టు సమీకరణలో ఆల్‌రౌండర్ పాత్రకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఉండే ఈ సమయంలో, షార్దుల్ వంటి ఆటగాళ్లు తిరిగి ఫామ్‌లోకి రావడం భారత క్రికెట్‌కు శుభపరిణామంగా భావిస్తున్నారు.

## శ్రేయాస్ అయ్యర్ గాయస్థితి మెరుగైందని జట్టు ప్రకటించింది



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** సిడ్నీ : భారత బ్యాట్స్‌మన్ శ్రేయాస్ అయ్యర్ గాయానికి గురైన ఘటనకు రెండు రోజుల తర్వాత, ఇప్పుడు ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని భారత క్రికెట్ జట్టు వైద్య విభాగం ప్రకటించింది. ఆస్ట్రేలియాతో జరిగిన చివరి వన్డే మ్యాచ్‌లో బౌండరీ లైన్ వద్ద క్యాచ్ పట్టే ప్రయత్నంలో కిందపడిపోవడంతో ఆయనకు స్ప్లీన్‌పై తీవ్ర గాయం జరిగింది. మ్యాచ్ తర్వాత తక్షణమే ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ప్రారంభ పరీక్షల్లో స్ప్లీన్ లేసరేషన్ అని నిర్ధారించారు. ప్రస్తుతం ఆయన సిడ్నీలోని ప్రత్యేక వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. జట్టు వైద్యులు ఆయన పరిస్థితి క్రమంగా మెరుగవుతోందని, శస్త్రచికిత్స అవసరం లేదని తెలిపారు. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, "శ్రేయాస్ బలంగా కోలుకుంటున్నారు. ఆయన మనందరికీ ప్రేరణ. జట్టు మొత్తం ఆయన త్వరగా మైదానంలోకి తిరిగి రావాలని ఎదురుచూస్తోంది" అని పేర్కొన్నారు. అయ్యర్ గాయంతో భారత మధ్యతరగతి బ్యాటింగ్‌లో ఖాళీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో యువ ఆటగాళ్లకు కొత్త అవకాశాలు లభించే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అభిమానులు సోషల్ మీడియాలో శ్రేయాస్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పోస్టులు షేర్ చేస్తున్నారు.

## ఆస్ట్రేలియా పిచ్‌లలో సూర్యకుమార్ యాదవ్‌కు కొత్త అవకాశాలు



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** : మెల్‌బోర్న్ : భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ సిరీస్‌లో కీలకమైన దశను ఎదుర్కొంటున్నాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న టీ20 సిరీస్‌లోని పిచ్‌లు ఆయనకు తన ఫామ్ తిరిగి పొందే ఉత్తమ అవకాశం కలిగిస్తాయని మాజీ భారత క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డారు. ఇర్ఫాన్ మాట్లాడుతూ, "సూర్యకుమార్ బౌన్సీ పిచ్‌లపై బలంగా ఆడగలడు. షార్ట్ బంతులను ఎదుర్కోవడంలో అతనికి సాంకేతికంగా మంచి నైపుణ్యం ఉంది. ఈ సిరీస్‌లో అతను పెద్ద ఇన్నింగ్స్ ఆడే అవకాశం ఉంది" అని పేర్కొన్నారు.గత కొంతకాలంగా సూర్యకుమార్ ఆటతీరు అస్థిరంగా ఉందన్న విమర్శలు వస్తున్నాయి. వరుసగా మూడు సిరీస్‌లలో పెద్ద స్కోర్లు సాధించలేకపోయిన ఆయనపై ఒత్తిడి పెరిగింది. అయితే ఆస్ట్రేలియా పిచ్‌ల స్వభావం ఆయనకు దూకుడు ఆటతీరును ప్రదర్శించే అవకాశం ఇవ్వొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. భారత జట్టు కూడా ఈ సిరీస్‌లో కొత్త కాంబినేషన్‌లను పరీక్షించనుండటంతో, సూర్యకుమార్ బ్యాటింగ్ స్థానంలో మార్పులు ఉండొచ్చని సమాచారం. అభిమానులు ఆయన ఈ సిరీస్‌లో తిరిగి తన పాత మాంత్రిక ఫామ్ చూపిస్తాడని ఆశాభావం

## తెలంగాణ కబడ్డీ జట్టు జాతీయ కప్ ఫైనల్‌లోకి దూసుకెళ్లిందిలి



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** పుణే : పుణేలో జరుగుతున్న జాతీయ కబడ్డీ కప్‌లో తెలంగాణ జట్టు అద్భుత ప్రదర్శనతో ఫైనల్ బరిలోకి ప్రవేశించింది. సెమీఫైనల్‌లో తమిళనాడును 42-33 తేడాతో ఓడించి ఈ ఘనత సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే తెలంగాణ ఆటగాళ్లు దూకుడు ప్రదర్శన కనబరిచారు. కెప్టెన్ ప్రణయ్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టుకు ఆధిక్యం తీసుకొచ్చాడు. రైడర్ రమేష్, డిఫెండర్ వినోద్ కీలక సమయాల్లో ప్రత్యర్థులను ఔట్ చేస్తూ జట్టు విజయానికి దోహదం చేశారు. చివరి నిమిషాల్లో తమిళనాడు తిరిగి పోరాడినా, తెలంగాణ రక్షణ ఘనంగా నిలిచింది. ఫైనల్‌లో తెలంగాణ జట్టు మహారాష్ట్రను ఎదుర్కోనుంది. కబడ్డీ అసోసియేషన్ అధికారి మాట్లాడుతూ, "ఇది తెలంగాణ జట్టుకు గర్వకారణమైన విజయం. ఈ సీజన్‌లో వారు క్రమశిక్షణతో ఆడి కొత్త రికార్డు సృష్టించారు" అని తెలిపారు. రేపు ఫైనల్ పోరు జరగనుండగా, రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు జట్టుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## హైదరాబాద్ మరాఠా హాకీ జట్టు విజేతగా నిలిచింది

**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** హైదరాబాద్ : హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ లీగ్‌లో హైదరాబాద్ మరాఠా హాకీ జట్టు చాంపియన్‌గా అవతరించింది. ఫైనల్‌లో వారు విజయవాడ వారియర్స్ జట్టును 3%-%1 తేడాతో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. మ్యాచ్ ఆరంభంలోనే హైదరాబాద్ జట్టు దూకుడు చూపించింది. ఫార్వర్డ్ ఆటగాడు సుజీత్ రెండు గోల్స్ సాధించి జట్టును ముందంజలోకి తీసుకెళ్లాడు. మూడో క్వార్టర్‌లో విజయవాడ జట్టు కౌంటర్ దాడులు చేసినా, హైదరాబాద్ గోల్‌కీపర్ రాహుల్ అద్భుతంగా రక్షించాడు. చివరి నిమిషంలో జట్టు కెప్టెన్ ఆకాశ్ మూడవ గోల్ కొట్టి విజయానికి ముద్ర వేశాడు. ఈ విజయంతో హైదరాబాద్ జట్టు మూడోసారి రాష్ట్ర చాంపియన్‌గా నిలిచింది. మ్యాచ్ అనంతరం నిర్వహించిన బహుమతి కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా శాఖాధికారులు ఆటగాళ్లను అభినందించారు. జట్టు కోచ్ మాట్లాడుతూ, "ఆటగాళ్ల కష్టమే ఈ విజయం వెనుక కారణం" అని గర్వంగా తెలిపారు.



# 38ఏళ్ల వయసులో వరల్డ్ రికార్డ్

### వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి రోహిత్ ◆ ఐసీసీ వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్ విడుదల



**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సంచలనం సృష్టించాడు. ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతడు టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానానికి చేరుకున్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులతో బ్యాట్స్‌మెన్‌గా వెనుదిరిగాడు రోహిత్ శర్మ. అయితే రెండో, మూడో మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాడు. 2వ వన్డేలో రోహిత్ శర్మ 73 పరుగులు చేయగా.. ముచ్చటగా మూడో వన్డేలో సెంచరీ చేయడమే కాకుండా 121 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తం సిరీస్‌లో రోహిత్ శర్మ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 3 మ్యాచ్‌ల్లో 202 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ గతంలో ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే, ఇప్పుడు అతను మూడో స్థానానికి పడిపోయాడు. గిల్ 745 రేటింగ్ పాయింట్లతో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్ 764 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత, రోహిత్ శర్మ రెండు స్థానాలు ఎగబాకి 781 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీకి అంతగా గుర్తుండిపోయేది కాదు. మూడో వన్డేలో అతను 74 పరుగులు చేసినప్పటికీ.. కోహ్లీ గతంలో వరుసగా రెండు వన్డేల్లో డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐసీసీ ర్యాంకింగ్స్‌పై ప్రభావం చూపింది. కోహ్లీ ఒక స్థానం దిగజారి టాప్-5 కంటే ఇంక దిగిపోయాడు. కోహ్లీ ప్రస్తుతం 745 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. రోహిత్, విరాట్ సుదీర్ఘ విరామం తర్వాత భారతదేశం తరపున ఆడుతున్నారు. ఇద్దరు అనుభవజ్ఞులు ఇప్పుడు




# శ్రీలంకలో బిజీగా పెద్ది టీమ్

**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'పై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్నాయి. 'ఉప్పెన'తో సెన్సేషన్ సృష్టించిన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' టీమ్ ప్రస్తుతం శ్రీలంకలో కీలకమైన షెడ్యూల్‌లో బిజీగా ఉంది. అక్కడ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటపై ఓ అందమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో, ఇది విజువల్‌గా, మ్యూజికల్‌గా గ్రాండ్ ట్రీట్‌గా మారబోతోందని ఫిల్మ్‌నగర్ టాక్. రామ్ చరణ్ కూడా ఇటీవల శ్రీలంక బయలుదేరినట్లు సమచారం. ఇంతలో, శ్రీలంక లొకేషన్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కలిసి దిగిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోల్లో ఇద్దరూ ఒక పాత రైల్వే ట్రాక్ టన్నెల్ ముందు నిలబడి ఉన్నారు. ఈ లొకేషన్ చూసి ఫ్యాన్స్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇది కేవలం సాంగ్ కోసం మాత్రమేనా? లేక సినిమాలో కీలకమైన యాక్షన్ లేదా ఎమోషనల్ సీక్వెన్స్‌కు సంబంధించిందా? అని ముచ్చటించుకుంటున్నారు. ఆ టన్నెల్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేకమైన భావోద్వేగ టచ్ ఇస్తుందని అంచనా. రత్నవేలు వంటి టాప్ సినిమాటోగ్రాఫర్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటంతో, విజువల్స్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటాయని ఫ్యాన్స్ నమ్మకం. బుచ్చిబాబు, రత్నవేలు ఇద్దరి కాంబినేషన్ పిక్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మొత్తానికి, 'పెద్ది' టీమ్ శ్రీలంకలో ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్‌ను మల్టిపుల్ లుక్స్‌లో చూడబోతున్నారని టాక్. 2026 మార్చి విడుదల లక్ష్యంగా సినిమా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటోంది.




జాన్వీ, రామ్‌చరణ్‌పై పాట చిత్రీకరణ

# పెద్ది బుచ్చిబాబుకు గురువు సలహాలు

సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌పై సుక్కు దృష్టి

మెగా 158లో నేను భాగం కావడం లేదు

నటి మాళవికా మోహన్ ప్రకటన విడుదల




**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పనిచేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకోచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే కథానాయిక గురించి చిత్ర బృందం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్‌రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' రూపొందుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది విడుదల కానుంది. అలాగే వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' రానుంది. వీటితో పాటు శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు ప్రాజెక్ట్‌లు లైనప్‌లో ఉన్నాయి. ఇక మాళవిక 'ది రాజాసాబ్' తో పలకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న ఈ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# సినిమాల్లోకి స్టార్ వారసురాలు

ఎంట్రీ ఇస్తున్న మహేశ్ బాబు

మేనకోడలు జాన్వీ

**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** సినిమాల్లోకి మరో స్టార్ వారసురాలు ఎంట్రీకి రంగం సిద్ధమైంది. సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి తొలిసారి హీరోయిన్ రంగ ప్రవేశం చేస్తుంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు సోదరి , నిర్మాత మంజుల కూతురు జాన్వీ స్వరూప్ కథానాయికగా తెరపైకి రానున్నట్లు వార్తలు వైరల్ అవుతూ సినీ వర్గాల్లో పెద్ద చర్చగా మారింది.2010లో సందీప్ కిషన్ హీరోగా మంజుల దర్వకత్వంలో వచ్చిన మనసుకు నచ్చింది సినిమాతో 10 ఏండ్ల వయసులోనే బాలనటిగా మంచి గుర్తింపు సంపాదించుకున్న జాన్వీ ఆపై తన కెరీర్‌పై దృష్టి పెట్టి ఉన్నత చదువులు పూర్తి చేసి డ్యాన్స్ ఇత్యాది అన్ని రంగాల్లో తర్ఫీదు తీసుకుని మల్టీ టాలెంటెడ్ అని అనిపించుకుంది. అయితే.. సినిమాలలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లుగా తాజాగా చేసిన గ్లామర్ ఫొటో షూట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. జాన్వీ గతంలో మనకు కనిపించిన దానికి విరుద్ధంగా పూర్తిగా ఔట్ అండ్ ఔట్ స్టైల్, లుక్ మార్చి సరికొత్తగా ట్రెండింగ్ వేర్‌లో వివిధ డ్రెస్సింగ్లతో దర్శణమిచ్చి కృష్ణ, మహేశ్ బాబు అభిమానులను, నెటిజన్లను ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది. మరోవైపు కృష్ణ కుమారుడు దివంగత రమేశ్ బాబు వారసులు జమకృష్ణ, సైతం హీరో హీరోయున్లుగా వేర్వేరు చిత్రాలతో ఎంట్రీ ఇస్తున్న సమాచారం తెలిసిందే. ఇది ఇలా ఉండగానే ఇప్పుడు జాన్వీ కూడా సిద్ధమవుతుండడంతో కృష్ణ, మహేశ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# బాహుబలి రిలీజ్‌పై రాజమౌళి ఇంటర్వ్యూ విడుదల




**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన బాహుబలి సినిమా మళ్లీ రీ రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. 'బాహుబలి: ది ఎపిక్' అనే పేరుతో రెండు భాగాలను ఒకే పార్టుగా అక్టోబర్ 31న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా రాజమౌళి, ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొని, షూటింగ్ జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. ఇందులో ఫస్ట్ పార్ట్‌తో పాటు సెకండ్ పార్ట్‌కి సంబంధించిన విషయాలను పంచుకున్నారు. తాజాగా ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ఫుల్ వీడియోను చిత్రయూనిట్ విడుదల చేసింది.




# పరేష్ రావెల్ ది తాజ్ స్టోరీపై కేసు దాఖలు

**హైదరాబాద్, అక్టోబర్ 29 (అక్షరవెలుగు):** బాలీవుడ్ నటుడు పరేష్ రావల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వివాదాస్పద చిత్రం 'ది తాజ్ స్టోరీ'. ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా విడుదలని అడ్డుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ చిత్రం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని పిటిషనర్ ఆరోపించారు. అడ్వకేట్ షకీల్ అబ్బాస్ ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా.. ఇందులో ఆయన సెన్సార్ బోర్డు , కేంద్ర ప్రభుత్వం, చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు పరేష్ రావల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ చిత్రం తాజ్ మహల్ చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపాడు. అలాగే ఒక ప్రత్యేక రాజకీయ సిద్ధాంతాన్ని ఈ చిత్రం ప్రోత్సహిస్తోందని పిటిషనర్ ఆరోపించారు. ఈ సినిమా విడుదలైతే మత విద్వేషాలకు దారితీసే అవకాశం ఉందని ఇది దేశ లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అబ్బాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు స్పందిస్తూ.. ఈ పిటిషన్‌ను తక్షణమే విచారించడానికి నిరాకరించింది. ఈ అంశాన్ని సాధారణ విచారణలో భాగంగా పరిశీలిస్తామని కోర్టు స్పష్టం చేసింది.

Edited, Printed, Published & owned by **PRUDHVIRAJU G** , Published From, H.No. 8-358, Abdullapurmet, Rangareddy Dist-501505, Hyderabad, Telangana State.
Printed at **GPR PUBLICATIONS**. H.No. 8-358, Abdullapurmet, Rangareddy Dist-501505, Hyderabad, Telangana State, Associate Editor: **KAVITHA PRUDHVIRAJ**,
RNI: TELTEL/2022/83798, Cell:9581442622 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com